

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 14-7-2025 పేజీలు: 16


### పారిశ్రామిక నగరాన్ని అభివృద్ధి చేసేందుకు

# ప్రత్యేక కార్యాచరణ : మేయర్



**గాజువాక, జూలై 13, మేజర్ న్యూస్:** పారిశ్రామిక నగరమైన గాజువాక ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన 6 వ జోన్ 65, 71, 86 వార్డుల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు, రాజాన రామారావు, లేళ్ల కోటేశ్వరరావు, తెలుగుదేశం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పారిశ్రామిక నగరమైన గాజువాక ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం అభివృద్ధి కార్యక్రమాల తో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని (తరువాయి 2వ పేజీలో)

### షీలానగర్‌లో

# భారీ చోరీ





- కేజీ బంగారం
- మూడు కేజీల వెండి
- 20 లక్షల నగదు చోరీ

**గాజువాక, జూలై 13, మేజర్ న్యూస్:** గాజువాక దరి షీలా నగర్ లో ఆదివారం తెల్లవారుజామున ఒక ఇంట్లో భారీ చోరీ జరిగింది. ఎల్ఐసిలో పనిచేస్తున్న శ్రీనివాస రావు వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 7 లోని లక్ష్మీ రెసిడెన్సి రెం డవ ఫ్లోర్ లో నివాసం ఉంటున్నారు. (తరువాయి 2వ పేజీలో)




- నిజాయితీ, సంక్షేమం లో సీపీ పనితీరు భేష్
- అడ్డుగోలు సంపాదనలో సీఐలు జోరు..
- విలాసవంతమైన భవనాలు, ఖరీదైన కార్లు కొనుగోలు
- కింద స్థాయి సిబ్బందిపైనే క్రమశిక్షణ చర్యలు
- సీఐలు ఎన్ని అక్రమాలకు పాల్పడిన పట్టించుకోని అధికారులు
- పోలీస్ స్టేషన్లో ఏ తప్పు జరిగిన దానికి సీఐనే బాధ్యత వహించాలి
- చేతులు మారుతున్న ముడుపులతో సీఐలు జోలికి రాని ఉన్నతాధికారులు
- నగరంలో ఏళ్ల తరబడి తిష్ట వేసి కూర్చున్న ముగ్గురు సీఐలు!
- మళ్ళీ కీలక పోస్టింగ్ కోసం రాజకీయ పైరవీలు..
- ఆరోపణల ఎదుర్కొంటున్న సీఐలపై చర్యలు తీసుకోవాలని పలువురి విజ్ఞప్తి

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

పనితీరు,సాంకేతికత వినియోగంలో విశాఖ పోలీసులకు రాష్ట్ర వ్యాప్తంగా ఎనలేని గుర్తింపు ఉంది.కొందరు పోలీసులు మాత్రం ఆ శాఖకు అవినీతి మరక అంటిస్తున్నారు.లంచం తీసుకోవడం, ఆదాయానికి (తరువాయి 2వ పేజీలో)

# నేటి నుంచి విశాఖలో 2వ బిమ్‌స్టెక్ పోర్ట్స్ కాంక్లేవ్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (బిమ్‌స్టెక్) పరిధిలో ప్రాంతీయ నౌకాశ్రయ, సముద్ర సంబంధాల బలోపేతానికి బిమ్స్ టెక్ కాంక్లేవ్ ను విశాఖ కేంద్రంగా 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కేంద్ర పోర్టులు నౌకా జలరవనా శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ కాంక్లేవ్ ను నేడు అధికారికంగా ప్రారంభించనున్నారు. బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక మరియు థాయ్‌లాండ్ సహా బిమ్‌స్టెక్ సభ్యదేశాల ప్రతినిధులు ఈ రెండు రోజుల సమ్మేళనానికి హాజరయ్యేందుకు విశాఖ చేరుకున్నారు. దేశంలోని అన్ని ప్రధాన పోర్టుల చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లు మరియు సీనియర్ అధికారులు సదస్సులో పాల్గొంటున్నారు. పోర్టు చైర్మన్ డా. ఎం. అంగముత్తు నేతృత్వంలో ఏర్పాట్లను పోర్ట్ అధికారులు పూర్తి చేశారు.

కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ విశాఖపట్నం పోర్టులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఆయనతో పాటు, కేంద్ర సహాయ మంత్రి శాంతను ఠాకూర్, చైర్మన్ డా. ఎం. అంగముత్తు, డిప్యూటీ చైర్మన్, మరియు పోర్ట్ అథారిటీకి చెందిన ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొంటారు. బిమ్‌స్టెక్ దేశాల ప్రముఖులు మరియు హోస్ట్ దేశమైన భారత్‌కి చెందిన నౌకాశ్రయ రంగ నిపుణులు తమ అనుభవాలను సభ్య దేశాలతో పంచుకోనున్నారు. ఈ కాంక్లేవ్ ద్వారా బిమ్‌స్టెక్ దేశాల మధ్య పోర్ట్ మరియు మేరిటైమ్ రంగాల్లో భాగస్వామ్యం మరింత బలోపేతం కావడంతో పాటు, విశాఖపట్నం బే ఆఫ్ బెంగాల్ ప్రాంతంలో ఒక కీలక సముద్ర కేంద్రంగా ఎదగనుంది.

# రాజ్యాధికారంతోనే దళితులకు విముక్తి

## కారంచేడు నరమేధానికి 40 ఏళ్లు




(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

అణిచివేత,దాడులకు నిరంతరం గురవుతున్న దళితులకు రాజ్యాధికారంతోనే విముక్తి సాధ్యమని కారంచేడు ఉద్యమ నేత సిర్రా నేతాజీ భగత్ సింగ్ తెలిపారు. నగరంలోని పౌర గ్రంథాలయంలో భీమ్ సేన వార్ ఆధ్వర్యంలో కారంచేడు నరమేధానికి 40 ఏళ్ళు (1985-2025) అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. బి. ఆర్..అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత అమరవీరులకు నివాళులార్పించారు.భగత్ సింగ్ మాట్లాడుతూ దళితులపై హంతక దాడులు కారంచేడుతో ఆగలేదని ఆ పరంపర ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని తెలిపారు. మనువాదం వల్ల కులహత్యాకాండల రోజు రోజుకి పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని రక్షించుకోవడానికి బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.దళిత మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకతోటి బాబురావు మాట్లాడుతూ కారంచేడులో అగ్రకుల దు రహంకారులు 6గురు దళితులను వేటాడి వెంటాడి చంపిన తీరు వివరించారు. మీ దుర్మార్గానికి వ్యతిరేకంగా దళిత బహుశా అంతా దేశవ్యాప్త పోరాటాన్ని నిర్మించారని ఆ నేపథ్యంలోనే దళిత మహాసభ ఏర్పడిందని తెలిపారు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కూడా ఈ ఉద్యమం సాధించుకున్న విజయమని పేర్కొన్నారు. దాడికి గురైన బాధితురాలు, ప్రత్యేక సాక్షి దుడ్డు సులోచన మాట్లాడుతూ ఓటు వేయలేదని, ఆత్మగౌరవంతో బతుకుతున్నామని దళితులపై దుర్మార్గమైన దాడికి దిగారని పేర్కొన్నారు. 1985 జూలై 17న దళిత పల్లిపై మారణాయుధాలతో ఎగబడి 6ఆరుగురిని హత మార్చారని పేర్కొన్నారు. ఆనాటికి తన వయసు 13 ఏళ్లని చిన్న పిల్లలను చూడకుండా తమపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. మడుగులో పడుకున్న వారిని చూసి గుండె చెరువు అయిందని అనాటి ఘటన గుర్తు చేసుకుని కన్నీటి పర్వతం అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దళితులంతా తమకు అండగా నిలిచారని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్ పర్సన్ సీతా మహాలక్ష్మి (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## రాజ్యాధికారంతోనే దళితులకు విముక్తి

మాట్లాడుతూ ఆత్మగౌరవంతో బతుకుతుంటే హం తకదాడులతో ఆధిపత్య కులాలు సమాధానం చెబుతున్నాయని దుయ్య బట్టారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భీమ్ సేన వార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కారంచేడు, చుండూరు,లక్ష్మీపేట వరకు అనేక హంతకు దాడులు దళితులపై సాగాయని సత్వర న్యాయం జరగలేదని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలన్నీ దళితులకు వ్యతిరేకంగానే వ్యవహరిస్తున్నాయన్నారు..కార్యక్రమంలో విదసం కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కల్యాణ్ రావు,ప్రొ. కోటి జాన్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి శ్రీరామ్మూర్తి,డి ఐటియు నాయకులు చింతా చిట్టిరాజు, భారత డెవలప్మెంట్ పార్టీ వ్యవస్థాపకుడుచింతాడ సూర్యం తదితరులు ప్రసంగించారు. భీమ్సేన వార్ అధ్యక్షుడు కె. చి న్నారావు,ప్రతినిధులు కుంచే మధు, వి.వి. దుర్గారావు,బల్లంకి కనక రాజు, మద్రా చంద్రశేఖర్,రేణు కుమార్,యెద్దు బాలకృష్ణ, గుడివాడ అప్పారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కార్యాచరణ: మేయర్



పేర్కొన్నారు. 65 వార్డు ప్రియదర్శిని కాలనీ విశాఖ నగర్ సంజీవయ్య గిరి కాలనీ అశోక్ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.5.55 కోట్ల వ్యయంతో వి ఆర్ సి సి డ్రైన్లు, రిటర్నింగ్ వాల్స్ తాగునీటి పైపులైన్లు పలుచోట్ల నిర్మాణ పనులకు, 71 వ వార్డు ఆటోనగర్ లో సుమారు రూ.49.60 లక్షల వ్యయంతో తాగునీటి పైప్లైన్ లకు, 86వ వార్డు పరిధిలో పలుచోట్ల సుమారు రూ.1.54 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, ఆర్ సి సి డ్రైన్, సీసీ కల్వర్టులు, వి ఆర్ సి సి బాక్స్ కల్వర్టులు నిర్మాణానికి జీవీఎంసీ నిధులు తో శంకుస్థాపన చేసామని తెలిపారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ అభివృద్ధిలో గాజువాక నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానం ఉండేలా నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. గాజువాక లోని ప్రతి వార్డును అంచెలంచెలుగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. 65, 71, 86 వార్డులలో సుమారు రూ. 7.59 కోట్ల వ్యయంతో రోడ్లు కాలువలు కల్వట్లు రిటర్నింగ్ వాల్స్ తాగునీటి పైప్లైన్ లకు నగర మేయర్ తో కలిసి శంకుస్థాపన చేసామని, రాష్ట్ర ముఖ్యమంత్రి అనునిత్యం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన పాలనలో అభివృద్ధి సంక్షేమము రెండు సమదృష్టితో పరిపాలన చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 6వ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు ఎమ్.ఆర్.ఎస్ ప్రసాద్, సహాయక ఇంజనీరు కేదార్ నాథ్, పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షీలానగర్‌లో భారీ చోరీ

ఇంట్లో కొద్దీ రోజుల్లో పెళ్లి ఉండటంతో బ్యాంకులో ఉన్న నగదు సుమారు 22 లక్షలు, బం గారం, వెండి తెచ్చి ఇంట్లో పెట్టు కున్నారు. పెళ్లి పనుల్లో భాగంగా ఇంటికి సున్నాలు వెయ్యడం వలన అందరూ శనివారం రాత్రి బయట పడుకున్నారు. తెల్లవారుజామున ఇంట్లోకి వచ్చి చూడగా ఇంట్లో వస్తువులు ఎక్కడ పడితే అక్కడ చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. బీరువా తెరిచి చూడగా నగదు,బంగారం,వెండి మాయమయ్యాయి. గ్రిల్స్ కట్ చేసి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు ఇంట్లోని కేజీ బంగారం, మూడు కేజీల వెండి, సుమారు 22 లక్షల రూపాయల నగదు, పెళ్లి పట్టు చీరలు, ఏడు వాచీలు దోచుకొని పరారయ్యారు. ఇంటి యజమాని శ్రీనివాసరావు ఫిర్యాదుతో గాజువాక క్రైమ్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మన్మధరావు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్, ఫింగర్ ప్రింట్స్ టీములను రప్పించారు. క్రైమ్ డి సి పి లతా మాధురి, ఏ సి పి లక్ష్మణరావు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ చోరీకి పాల్పడింది ఎవరు అన్న దానిపై పోలీసులు వేట మొదలుపెట్టారు. స్థానిక దొంగలా లేక అంతర్రాష్ట్ర ముఠాల హస్తం ఉందా అన్నదానిపై దర్యాప్తును తీవ్రతరం చేశారు.

# పోలీస్ శాఖలో అవినీతి తిమింగలాలు..?

(మొదటి పేజీ తరువాయి)



మించి ఆస్తులను గడించడం చేస్తున్నారు.అరెస్ట్ అవ్వడమే ఇందుకు నిదర్శనం.విశాఖ నగర పరిధిలో అవినీతి ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందించి సిపి సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నా పలు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది తీరు మారడం లేదు. కళ్లెదుట సహచరులు సస్పెన్షన్ వేటుకు గురై ఛార్జి మెమోలు అందుకుంటున్నా కొందరు పైస్థాయి అధికారులు,ఇన్?స్పెక్టర్లు,ఎస్సైలు దర్జాగా చేతివాటం చూపిస్తున్నారు.

వీరు పోలీస్ స్టేషన్లను సెటిల్‌మెంట్లకు అడ్డాగా మార్చి అందినంత దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. విశాఖ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో పనిచేసే సిబ్బందికి క్రమశిక్షణ లోపించిందనే విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటం అవినీతి అధికారులకు వరంగా మారింది.కొందరు సిబ్బంది ముఫ్తీ దుస్తుల్లోనే జనరల్ విధులు నిర్వహిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

### పోలీస్ శాఖలో అవినీతి కంపు..!!

పోలీస్‌శాఖలో పలువురు లంచగొండి సిబ్బంది తయారవుతున్నారు. అధికారుల చేతి వాటం ఆ శాఖ ఉన్నతాధికారులను ఆయోమయంలో పడేస్తోంది. కొంతమంది చేస్తున్న తప్పులకు, ఇతర అధికారులు తలదించుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇటీవల కాలంలో తరచూ కొందరు కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్పీ స్థాయి వరకు లంచాలు తీసుకుంటూ పోలీసు శాఖకు మచ్చ తీసుకువస్తున్నారు. పోలీస్?స్టేషన్?కు వచ్చే వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార భావంతో పని చేయాల్సిన పోలీసులు లంచాల మత్తులో జోగుతున్నారనే విమర్శలు బహిరంగంగా వెల్లువెత్తుతున్నాయి. కొందరు కానిస్టేబుళ్ల నుంచి పై స్థాయి అధికారుల వరకు బాధితుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగా ఉన్నాయి!! బాధితులతో ముక్కు పిండి మరీ లంచాలు వసూలు చేస్తూ వారి జేబులను గుల్ల చేస్తున్నారు.దానికి నిదర్శనం నేడు జరిగిన సస్పెన్షన్లు వేటు!!

### పోలీస్ స్టేషన్‌లలో సిఐల అక్రమాలు..?

రాజకీయ పలుకుబడి,కాసులు ఖర్చు బెట్టుకొని దర్జాగా సిఫార్స్ లెటర్ లతో పోస్టింగ్ లు తెచ్చేకొనే అధికారుల హవా పెరిగిపోయింది. కీలక పోలీసు స్టేషన్ లకు నేతల తో కర్చీఫ్ వేసి పోలీసు నిబంధనలకు పాతర వేస్తూ పోస్టింగ్ దక్కించుకుంటున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ లలో సిఐ లాగా అక్రమాలు యదేచ్చగా కొనసాగుతున్నాయనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. వారిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో కొన్ని కేసులు నమోదు కావడం, మరికొన్ని కేసులు నమోదు కాకుండానే ఉన్నాయని తెలుస్తోంది. కొన్ని కేసులలో,సిఐలు కేసుల విచారణలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి.మరికొన్ని కేసులలో సిఐలు డబ్బులు లేదా ఇతర ప్రయోజనాల కోసం కేసులు సెటిల్ చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాలలో, సిఐ లు కేసులను నమోదు చేయడంలో జాప్యం చేయడం లేదా కేసులను నమోదు చేయకుండా ఉండడానికి ప్రయత్నించడం వంటివి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని వలన బాధితులు న్యాయం పొందడంలో ఆలస్యం అవుతుందనే విమర్శలు వస్తున్నాయి. కొందరు సిఐలు డబ్బులు లేదా ఇతర ప్రయోజనాల కోసం కేసులు సెటిల్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని కొందరు బాధితులు బాహాటంగానే చెబుతున్నారు. కొన్ని సందర్భాలలో, సిఐలు తమ అధికారాలను దుర్వినియోగం చేసి, నిర్దోషులపై తప్పుడు కేసులు పెట్టడం..లేదా.. నేరస్థులను రక్షించడం వంటివి చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. కొన్ని సందర్భాలలో,సిఐలు తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పక్షాన నిలబడతారని బాధితులు చెబుతున్నారు.ఇది నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసు వ్యవస్థకు మచ్చ తెస్తుందని పలువురు అంటున్నారు.

### వరుసగా కింద స్థాయి సిబ్బంది పైన వేటు..?

పోలీసు శాఖలో వరుసగా కిందిస్థాయి సిబ్బందిపైనే వేటుపడుతూ వస్తుంది. ఎస్సై అలాగే సీఐ అదే విధంగా ఏసిపి స్తాయి అధికారులపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సిపి వారిపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా చాలామంది పోలీసు సిబ్బందిపై వేటు పడింది.ఇందులో ఎక్కువగా హెూంగార్డు,కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై,ఎస్సై ల వరకు ఉంటున్నారు. అయితే వాళ్ళతో సక్రమంగా విధులు నిర్వర్తించేలా చేసే బాధ్యత సీఐ ది.మరి సిఐపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి.స్టేషన్ సుప్రీం సీఐ నే కదా,స్టేషన్ లో ఎటువంటి ఘటన జరిగిన దానికి పూర్తి బాధ్యత సిఐ వహించాల్సి ఉంది. ఆయనకు మాత్రం ఈ విషయంలో ఎందుకు వెలుసుబాటు ఉందో అర్థం కావడం లేదు.కమిషనరేట్ పరిధిలో లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్,క్రైం విభాగాలు చాలా కీలకంగా ఉంటాయి.నగర పరిరక్షణ కోసం ప్రజల బద్రత కోసం ఇవి పని చేస్తాయి.ఏ స్టేషన్ కైనా స్టేషన్ హౌస్ అధికారిదే కీలక పాత్ర అనే విషయం అందరికీ తెలిసిందే. హెూంగార్డు,కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై,ఎస్సై ల వరకు వాళ్ళ తో సక్రమంగా విధులు చేసేలా చేసే బాధ్యత సీఐ ది. అలాగే ఒకొక్క సబ్ డివిజన్ కు ఒక అసిస్టెంట్ కమిషనర్ ఉంటారు.స్టేషన్ల అధికారుల పనితీరు పై ఏసిపి లకు పూర్తి బాధ్యత కూడా ఉంటుంది.

### వీరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?

ఇటీవల కాలంలో అవినీతి పాల్పడుతూ అడ్డంగా దొరికిపోతున్న సిబ్బంది పై విశాఖ పోలీసు కమిషనర్ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

అందులో అధికంగా హెూంగార్డు,కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై లు ఉన్నారు.వీరి పైన ఎక్కువగా సస్పెన్షన్ వేటు పడుతుంది.సీపీ శంఖబ్రత బాగ్చీ అవినీతి చేస్తే ఉపేక్షించేది లేదని చెప్పిన ఆదేశాలు బేఖాతర్ చేయడంతో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం కొనసాగుతుంది. కానీ వీరి పైన ఉన్న సి ఐ అలాగే ఎస్పీ స్థాయి అధికారుల పాత్ర పై స్పెషల్ బ్రాంచ్ ఎందుకు దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

### జనరల్ దందా..?

విశాఖ కమిషనరేట్ లో విచ్చలవిడిగా జనరల్ దందా పుష్కలంగా నడుస్తుందనే ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.

ఇక్కడ కొంతమంది అధికారులు సీపీని తప్పుదోవ పట్టిస్తూ తమ కార్యక్రమాలను చక్కబెట్టుకుంటున్నట్లు తెలుస్తుంది.తాము ఏమి చెప్పిన సరే సిపి గుడ్డిగా నమ్మేస్తారు అనే భావనతో కొందరు ఉన్నత స్థాయి అధికారులు పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ జనరల్ దందా చేస్తూ అడ్డుగోలుగా ఆస్తులను పెంచుకుంటున్నారు. ఉన్నత స్థాయి అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేసే సిఐలు చేస్తున్న అక్రమాలకు వంత పాడుతూ అందులో కూడా కమిషన్లు తీసుకుంటున్నట్లు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. అయితే చాలా విషయాలు సిపి వరకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు.

### సిఐల బరితెగింపు..?

కొన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిఐలు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని విషయాలలో నేరుగా కాకుండా కింద స్థాయి సిబ్బందిని మధ్యవర్తులుగా ఉపయోగిస్తూ వారి ద్వారా పెద్ద ఎత్తున లంచాలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.అద్దె ఇంట్లో ఉండే గత ఎస్సై లు కానీ సిఐలు కానీ నేడు బినామీ పేరులతో అద్దాల భవంతుల్లో ఉంటున్నట్లు ప్రచారం కూడా జరుగుతుంది.వీరి జీతం తో లక్షలాది రూపాయలు వెచ్చించి అపార్ట్మెంట్లలో ప్లాట్లు కొనడం అనేది అసమంజసమని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.సీపీ వీరి పై సరేనా నిఘా పెట్టకపోవడం వల్లే కొందరు అధికారులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నారు

### సిఐల పై కూడా చర్యలు తీసుకోవాలి..!!

100 రూపాయల నుంచి వెయ్యి రూపాయలు లంచం తీసుకున్న కిందిస్థాయి సిబ్బంది పై వెంటనే సస్పెన్షన్ వేటు పడుతూ ఉంది.మరి అడ్డుగోలుగా అక్రమార్జన చేస్తూ సంపాదిస్తున్న సిఐ స్థాయి అధికారుల పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కమిషనరేట్ లో పని చేసి ఒక్కొక్క సీఐ కి ఖరీదైన కారుల్లో ఉద్యోగాలకు వాస్తు ఉండటం అందరికీ తెలిసిందే.లక్షలాది రూపాయలు వెచ్చించి అంత విలువైన కారును కొనుగోలు చేసి దాని పైనే విధులకు హాజరవుతున్న పోలీసు అధికారులపై చర్యలు ఎక్కడ అని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఇటీవలే ఓ ఏఎస్సై పోలీసు క్రైం ప్రాపర్టీ ను తన సొంత అస్తిలా అమ్మేసి అడ్డంగా బుక్కేసాడు.అందులో అక్కడ పని చేసే సీఐ పాత్ర లేకుండా జరిగిందా? అనే విమర్శలు కూడా వస్తున్నాయి.మద్యం బొటల్స్ వ్యవహారంలో లంచాలు తీసుకున్నారని వన్ టౌన్ పోలీసులు పై సస్పెన్షన్ వేటు వేశారు.స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి తెలియకుండా ఒక కానిస్టేబుల్ స్థాయి లో దాడులు చేయగలరా.! అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అసలు స్టేషన్ సీఐ లకు తెలియకుండా ఏ సిబ్బంది అయిన ఏమైనా చేయగలరా? అనేది అందరి సందేహం!ఇదిలా ఉండగా ఏళ్ల తరబడి ఒక ఏసిపి నగరం విడిచి వెళ్లడం లేదని,ఇక్కడే ఎస్సై,సీఐ,ఏసీపీ బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారని అతనిపై పోలీసు శాఖలోని కొందరు అధికారులే మాట్లాడుకుంటున్నారు. రాజకీయ నేతల అండదండలతో కొందరు అధికారులు నేల తరబడి విశాఖలోనే తిష్ట వేసుకుని కూర్చుని ఉండటం జరుగుతుంది. అయితే విశాఖపట్నం పోలీసు శాఖలో ఇప్పటి వరకు ఒక్క సీఐ పై కూడా చర్యలు తీసుకున్నట్లు దాఖలలైతే ఎక్కడ కనిపించలేదు. సాక్షాత్తు విదేశీయరాలు వద్ద 10 వేలు లంచం తీసుకున్నారని ఆరోపణలు వచ్చిన కనీసం చర్యలు తీసుకోలేదని, ఆ కిందిస్థాయి సిబ్బంది ఇప్పుడు పోలీసు ఉన్నత అధికారులను ప్రశ్నిస్తున్నారు!!13 నెలలు అద్భుతంగ సీపీ పాలన ఉన్నప్పటికీ,సిఐల అవినీతి మరక వలన విశాఖ పోలీసు శాఖకు చెడ్డి పేరు వస్తుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఐలపై సిపి దృష్టిసారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## ఉప్పాల హారికపై దాడి అత్యంత దుర్మార్గం



**దేవరాపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ, జనసేన గుండాలు పోలీస్ల సమక్షంలోనే దాడికి తెగబడటం అత్యంత దుర్మార్గమని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈర్లే అనురాధ తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు దేవరాపల్లి మండలం తారువలో ఆదివారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధిపై టీడీపీ, జనసేన గుండాలు ముకుమ్మడిగా దాడి చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కూటమి కార్యకర్తలు ఉన్మాదంతో దాడులు చేస్తున్నా పోలీస్లు ప్రేక్షక పాత్ర వహించడం ఆందోళన కల్గిస్తుందన్నారు.. జిల్లా ప్రథమ పౌరురాలికే రక్షణ కల్పించలేని ఈ ప్రభుత్వం, ఇక సామాన్య మహిళలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తుందని అందోళన వ్యక్తం చేశారు. సోనల్ మీడియాలో పోస్టులు పెట్టారని నెపంతో ఒక మహిళను జైల్లో పెట్టిన పోలీస్ లు, జెడ్పీ చైర్ పర్సన్, జిల్లా ప్రథమ పౌరురాలిపై దాడులు చేస్తే అదే మాదిరిగా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందన్నారు. మహిళా ప్రజాప్రతినిధిపై నడిరోడ్డుపై అడ్డగించి దాడికి పాల్పడితే ఇప్పటి వరకు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, హెూంమంత్రి ఎందుకు స్పందించలేదని ఆమె ప్రశ్నించారు. మహిళా కమీషన్, డీజీపి తక్షణమే స్పందించి దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఆడపిల్లలకు సైతం రక్షణ కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. కాకినాడ జిల్లాలోని రంగరాయ వైద్య కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్ విద్యార్థినుల ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడంపై పిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌కి విశేష స్పందన

## వైద్య సేవలు పొందడానికి వచ్చిన ప్రజలకు స్పీకర్ అయ్యన్న సేవలు



**నర్సీపట్నం, జూలై 13, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో గో హాస్పిటల్స్ మరియు అమెరికా నుండి డాక్టర్ ఆశ్రిత కంచర్లపల్లి గారి బృందం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కు ప్రజలు విశేషంగా స్పందించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారి ఆధ్వర్యంలో ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ మెడికల్ క్యాంప్‌ను గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, ఆయన సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమం గో హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సువర్ణ గారి నేతృత్వంలో, అమెరికాలో సేవలందిస్తున్న డాక్టర్ ఆశ్రిత కంచర్లపల్లి గారి బృందం ద్వారా చేపట్టబడింది.

ఈ మెగా క్యాంప్‌లో అనేక విభాగాలలో సేవలు ఒకేచోట, ఒకేరోజు ఉచితంగా అందించబడినది. దేశ-విదేశాలనుండి వచ్చిన వైద్య నిపుణులు తమ సమయాన్ని ప్రజలకు అంకితం చేయడాన్ని నర్సీపట్నం ప్రజలు గౌరవంగా, హర్షంగా స్వీకరించారు.

క్యాంప్‌లో సుమారు రూ.10,000 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడినవే కాకుండా, ఉచిత మందులు, విటమిన్ మాత్రలు, కళ్లద్దాలు, ఇతర సాధారణ ఔషధాలు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, వాస్క్యులర్ డాప్లర్ స్క్రీనింగ్, కంటి పరీక్షలు, రక్త పరీక్షలు, డయాలసిస్, మధుమేహం పేషెంట్లకు ప్రత్యేక సలహాలు వంటి సేవలు అందించబడ్డాయి.

శంకర్ ఐ ఫౌండేషన్ నిపుణుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించబడినవి. అవసరమైన వారికి బుధవారం విశాఖపట్నంలో రవాణా ఖర్చులతో పాటు ఉచితంగా కటారాక్ట్ శస్త్ర చికిత్స చేయనున్నారు.

ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, “వెరికోస్ వెయిన్స్ అనే వ్యాధి చాలా మందిలో కనిపిస్తున్నప్పటికీ, దాని గురించి గ్రామీణ ప్రజలకు తగిన అవగాహన లేదు. గో హాస్పిటల్స్ వారు దీనిపై ప్రత్యేక శిబిరం నిర్వహించడాన్ని హర్షించతగిన విషయం. అవసరమైన వారికి తాము ఆపరేషన్ కూడా చేస్తామని తెలియజేశారు,” అని అన్నారు. అలాగే, శంకర్ ఐ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా పరీక్షలు, శస్త్రచికిత్సలు అందించడం పట్ల కూడా హర్షం వ్యక్తం చేశారు.

ఈ మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ. దనిమిరెడ్డి మధు. టిడిపి వార్డ్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, వాలంటీర్లు సహకరించారు.

క్యాంప్‌లో ప్రముఖ వైద్యులు సేవలు అందించారు: ఈ కార్యక్రమం ప్రజలలో ఆరోగ్యంపై చైతన్యం పెంచడంతో పాటు, అవసరమైన వైద్య సేవలను సమర్థంగా అందించింది.

# లంకెలపాలెంలో శ్రీరామ్‌నగర్ కాలనీలో చోరీ

**పరవాడ, జూలై 13, మేజర్‌న్యూస్:** మండలంలోని లంకెలపాలెం శ్రీరామ్‌నగర్ కాలనీలో శనివారం రాత్రి డొంకాడ విమల కుమారి తాళం వేసి తన పెద్ద కొడుకు ఇంటికి వెళ్లగా, ఆదివారం మధ్యాహ్నం తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, బీరువా పగలగొట్టి ఇంటి మొత్తం చిందరవందరగా ఉంచినట్లు గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో నుండి సుమారు నాలుగు తులాల బంగారం వస్తువులు మరియు ఇరవై తులాల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు ఆమె తెలిపారు. పోలీసులు పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ మార్గదర్శకత్వంలో, ఇన్స్పెక్టర్ మల్లికారు ్జనరావు పర్యవేక్షణలో, ఎస్.ఐ. సత్యనారాయణ ఆధ్వర్యంలో క్లూస్ టీం సహాయంతో స్థలాన్ని పరిశీలించారు. ఇంటి తాళం వేసి, ఎవరూ లేని సమయంలో దొంగత నానికి పాల్పడ్డారని గుర్తించారు. కేసు నమోదు చేసి ఎస్.ఐ. సత్యనారాయణ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## సంజీవిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు



**రావికమతం, జూలై 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సంజీవిని మల్టీ స్పెషాలిటీ 8వ బ్రాంచ్ ను ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అత్యవసర వైద్య సహాయం అందించేందుకు కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఇక్కడ ప్రారంభించడం అభినందనీయమన్నారు. వైద్యం వ్యాపార ధోరణిగా మారిందన్న ధుర అభిప్రాయన్నీ చెరిపేస్తూ సేవా భావంతో నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఆసుపత్రి ఎండి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమకు చోడవరం కొత్తవలస ఎస్ కోట తదితర బ్రాంచీలు ఉన్నాయన్నారు. రావికమతం 8వ బ్రాంచ్ అని తెలిపారు. ఇక్కడ అన్ని రకాల వ్యాధులకు స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అత్యవసర చికిత్సకు ఐసీయూ కూడా ఉందన్నారు ఆరోగ్యశ్రీ పథకంలోని వ్యాధులకు సర్జరీ అవసరమైన వారికి తమ నెట్వర్క్ ఆసుపత్రిలో చికిత్స చేసి అనంతరం రావికమతం తీసుకొచ్చి తదుపరి వైద్య సహాయం అందించనున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గెంజి మోదీ నాయుడు . స్టార్ వన్ లోన్స్ ఎండి పులగాయల గోవిందా, మేడివాడ సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహమూర్తి, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కె.కోటపాడులో రేషన్ బియ్యం పట్టివేత

### - పోలీసులు అదుపులో డ్రైవర్, వ్యాన్ సీజ్

**కె.కోటపాడు / దేవరాపల్లి, జులై 13, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం కొనుగోలు చేసి తరలించే క్రమంలో పట్టుకున్నామని ఎస్.ఐ ఆర్.ధనుంజయ విలేకరులకు తెలిపారు. ఆదివారం స్థానిక విలేఖరులతో కేసు వివరాలు తెలుపుతూ ఏపీ 31.టీ. పి. 4752 వ్యాన్లో డ్రైవర్ బూరా నాగేశ్వరరావు మండలంలో గుల్లిపల్లి గ్రామంలో ప్రజల వద్ద కోటా రైస్ ను కొని బస్తాలు గా చేసి వ్యాన్లో లోడ్ చేసి తరలించే క్రమంలో కె.కోటపాడు పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా శనివారం రాత్రి 10 గంటల సమయంలో పట్టుకున్నామని తెలిపారు. వ్యాన్లో బియ్యం లోడు సుమారు రెండు టన్నులు ఉంటుందని కోటపాడు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి డ్రైవర్ ని, బియ్యం తో ఉన్న వ్యాన్ ను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ధనుంజయ్ తెలిపారు.



# విద్యాభివృద్ధికి బాలికలకు చేయూత



**రామభద్రపురం, జూలై 13, మేజర్ న్యూస్ :** పేద బాలికల విద్యాభివృద్ధికి బొబ్బిలి కి చెందిన ప్రముఖ సామాజిక సేవ సంస్థ కారుణ్య ఫౌండేషన్ ఉచితంగా సైకిళ్లను సమకూర్చి చేయూతను అందించింది. నాయుడువలస పాఠశాలలో 8 వ తరగతి ఉత్తీర్ణులై ఉన్నత పాఠశాలల్లో ప్రవేశం పొందిన 5 గురు పేద బాలికలకు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్,నాయుడు వలస పాఠశాల ఆంగ్లభాష పాఠశాల సహాయకులు జె సి రాజు సొంత నిధులు రూ 30 వేల రూపాయలతో సైకిళ్లను కొనుగోలులిచేసి గ్రామ సర్పంచ్ శ్రీమతి లక్ష్మి విశ్రాంత ఏ ఈ నిడగంటి సత్యం చేతులమీదుగా ఆదివారం గ్రామ సచివాలయం వద్ద అందించారు ఈ సందర్భంగా లిసర్పంచ్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేదిశగా విద్యార్థులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న జె సి రాజు మాస్టారు చేస్తున్న కృషి అభినందనీయమని లికారుణ్య సంస్థ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు బాలికలు బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరును తీసుకొని రావాలన్నారు.కార్యక్రంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెక్కలి వలసలో అంగరంగ వైభవంగా కనకదుర్గ తల్లికి పూజలు



**తెర్లాం, జూలై 13, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని టెక్కలి వలస గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా కనకదుర్గతల్లి అమ్మవారికి పసుపు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ శివారులో వెలసిన కనకదుర్గ తల్లి చెట్టు మొదట అమ్మవారి విగ్రహాలకి భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు ఘట మహోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఆబాల గోపాల సైతం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ముడుపులు కానుకలు చెల్లించుకున్నారు . ప్రతి ఏటా ఆషాడ మాసం గురు పౌర్ణమి మరుసటి ఆదివారం జరుగు కనకదుర్గతల్లి ఉత్సవానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడం విశేషం. ఈ సందర్భంగా గ్రామ ఉత్సవ కమిటీ అమ్మవారిని దర్శించుకుని నిమిత్తం అన్ని రకాల ఏర్పాట్లు చేసి అందరికీ దర్శనం కలిగే భాగ్యాన్ని ప్రసాదించడం గ్రామ ప్రజలంతా భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఉత్సాహంగా సుపరిపాలన తొలి అడుగు



**లక్కవరపుకోట, జూలై 13, మేజర్ న్యూస్:**రంగరాయపురం గ్రామంలో పర్యటిస్తున్న మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు ఈ కార్యక్రమంలో భాగంగా అనేక కుటుంబాలను కలిసి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.. వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు.. సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో చేస్తున్న మంచిని వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జీలు క్లస్టర్ ఇంచార్జీలు తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బ్యాటరీ సైకిల్‌ని తయారు చేసిన సిద్ధూని అభినందించి సత్కరించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జూలై 13, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం, తెర్లాం మండలం, జాడవారి కొత్తవలస గ్రామానికి చెందిన రాజాపు సిద్ధూ తన వినూత్న ఆలోచనలతో తక్కువ ఖర్చులో రూపొందించిన బ్యాటరీ సైకిల్ ను తయారుచేశారు.ఈ మేరకు ఆదివారం సిద్ధూని బొబ్బిలి కోటకు పిలిపించి, గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)అభినందించి, సత్కరించారు. తన ఆలోచనలకు మరింత పదునుపెట్టి, ఉన్నత స్థాయికి వెళ్ళాలని ప్రశంసిస్తూ కొంత ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యే బేబీనాయనతో సిద్ధూ మాట్లాడుతూ, తమ గ్రామం వ్యవసాయ ఆధారిత గ్రామమని, ఉన్న ఒక్క చెరువులో నీటిని వాడుకుంటూ దాదాపు 40 ఎకరాల భూమిని రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపి..ఎమ్మెల్యే తమ గ్రామ వ్యవసాయ భూమిలో రెండు బోరుబావులను నిర్మించి సోలార్ ద్వారా విద్యుత్ సదుపాయం కల్పిస్తే, రైతులు రెండవ పంటను పండించుకునే అవకాశం ఉంటుందని కోరారు.. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బేబీనాయన, వీలైనంత త్వరగా వారి గ్రామానికి సాగునీరు ఏర్పాటు చేసేలా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్ధూ పెదనాన్న నేతేటి రామారావు, బంధువులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీపీఐ 14వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి



**బాడంగి, జూలై 13, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 14వ మహాసభలు ఈ నెల 26, 27 తేదీల్లో బొబ్బిలిలో జరగనున్న నేపథ్యంలో బాడంగి మండలం కోడూరు శాఖ నుండి అత్యధిక మంది మహాసభలలో పాల్గొనివిజయవంతం చేయాలని ఇందులో భాగంగా మహాసభల అధికారిక లోగోను విడుదల చేసినట్లు జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనంద రావు అన్నారు ఆదివారం కోడూరు గ్రామంలో లోగో ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ, సిపిఐ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి స్థానిక శాఖల నుండి జాతీయ స్థాయికి మహాసభలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు, పరిష్కార మార్గాలు సూచించేందుకు ఈ మహాసభ వేదికగా నిలవనుందని చెప్పారు. జూలై 26న నిర్వహించే బహిరంగ సభ, ర్యాలీ మహాసభలకు ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజలంతా మహాసభలకు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. నాగభూషణం, కోడూరు శాఖ కార్యదర్శి బి. ప్రభాకర్, సిపిఐ నాయకులు రాజు, రమేశ్, శంకరరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన




**బొబ్బిలి, జూలై 13, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం, కింతలివానిపేట గ్రామంలో ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.. ఎన్నికల సమయంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను కొన్ని అమలు చేశామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అన్నదాత సుఖీభవలి కూడా అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కర రావు,బొబ్బిలి మండలం పార్టీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయ, దిబ్బగుడివలస ఎంపిటిసి వెన్నెల నాగరాజు, కింతలివానిపేట గ్రామ నాయకులు కింతలి రాము ,బొంతలకోటి గోపి, తప్పిటి రామారావు ,బొంతలకోటి నాగరాజు, యామల గోపి బొంతలకోటి సింహాచలం , తప్పిటి రంగారావు ,కింతలి కృష్ణం రాజు,తప్పిటీ సింహాచలం , పెద్దింటి రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో పేదలకు లక్షలాది రూపాయల లబ్ధి: బడ్డుకొండ



**నెల్లిమర్ల, జూలై 13, మేజర్ న్యూస్:** వైసిపి హయాంలో పేదలకు సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది రూపాయల లబ్ధి చేకూరిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని టెక్కలి, చంద్రంపేట,గుషిణి, నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో ఆదివారం బాబు షూ్యరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. బడ్డుకొండ మాట్లాడుతూ నియోజకవర్గంలో స్థానికులని కాదని ఎన్ ఆర్ ఐని ఎమ్మెల్యేగా గెలిపించారని ఆమె హైటెక్ పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. గెలిచిన వందరోజుల్లో నియోజకవర్గంలో కంపెనీలు స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని చెప్పారు. స్థాపిస్తానన్న వంద కంపెనీలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎడాది కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని చెప్పారు. సూపర్ సిక్స్ హామీని బాబు సర్కార్ గాలికొదిలేసిందని విమర్శించారు. వైసిపి మండల అధ్యక్షులు జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, మత్స సత్యనారాయణ, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దంతులూరి గిరిబాబు, నాయకులు సంఘంరెడ్డి జగన్నాథం, మక్కువ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎరుకులపాకలలో సుపరిపాలన తొలి అడుగు



**బాడంగి, జూలై 13, మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం మధుర గ్రామమైన ఎరుకులపాకల గ్రామంలో సోమవారం ఉదయం 8 గంటలు నుండి ఎమ్మెల్యే బేబీ నాయన ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నారు అని టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## జిల్లాలో ఎరువులకు కొరత లేదు

**ప్రతీ రైతు కావలసిన ఎరువులు తీసుకోవచ్చు**

**ఎరువులకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జూలై 13, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. ప్రతీ రైతు తమకు కావలసిన ఎరువులు తీసుకోవచ్చున్నారు. ఎరువులకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు కావలసిన ఎరువులు ప్రభుత్వం 50% ప్రైవేటు వర్తకులు 50% సొసైటీస్ లేదా రైతు సేవా కేంద్రాలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో యూరియా 10583 mts, డి.ఏ.పి 6402 mts, పోటాష్ 922 mts, కాంప్లెక్స్ 3084 mts, సూపర్ పాస్పేట్ 842 mts సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇందులో రైతు సేవా కేంద్రాలకు 50% పంపిణీ చేయడమైనదని వివరించారు. ప్రస్తుతం ఈ నెల 11 నాటికి %ూూా% మార్కెఫెడ్ వద్ద ఉన్న నిల్వలు యూరియా 5692.365 mts. డి.ఏ.సి 215. 0 , 5292 mts. అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు ఈ నెల 5 నాటికి జి. సిగడం మండలంలో యూరియా 314. 595 mts డి.ఏ.పి 302 25 mts., పొటాష్ 25.mts., 129. 25 వీం. ూూా 17. 0 వీం. 2 788.095 mts సరఫరా అయినట్లు వివరించారు. జూలై 5 నాటికి జి. సిగడం మండలంలోని రైతు సేవ కేంద్రాలు ద్వారా ఇప్పటి వరకు యూరియా 239 mts. డి.ఏ.పి 80.0 mts., మండల వ్యవసాయ అధికారి ప్రతిపాదనలు మేరకు మొత్తం 319.76 mts, సరఫరా చేయడమైనదని, ఇంకా ఈ వారంలో యూరియా 140.mts. సరఫరా చేయడానికి మార్కెఫెడ్ ద్వారా ప్రతిపాదనలు చేయడమైనదని పేర్కొన్నారు. జిల్లాలో ఏప్రిల్ 1 నాటికి ప్రారంభ నిల్వ సుమారు 15129 mts, జూలై 10 నాటికి సరఫరా అయినాయని, 21835 %వీం%, అమ్మకాలు జరిపినవని, 7583 mts. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువులు 29382 mts (రెట్రైలర్ మరియు హోల్ సేల్) ఉన్నట్లు వివరించారు. జిల్లాలో ఎరువుల అధిక ధరలు నియంత్రణకు అంతర్గత బృందాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ చేసి చర్యలు తీసుకోబడినవని, ఎరువులు వినియోగదారులకు MRP ధరలకే అమ్మకాలు జరపవలసినదిగా ఆదేశించడమైనదని తెలిపారు. లేని యెడల చర్యలు తీసుకొనబడునని వెల్లడించారు. పై విషయమై ప్రసుతం ఉన్న నిల్వలు, కావలసిన ఎరువుల విషయమై రాష్ట్ర కార్యాలయంనకు ప్రతిపాదనలు పంపడమైనదని, జిల్లాలో ఎటువంటి ఎరువులు కొరత లేదని తెలియచేశారు.

## చేతి పంపు తొలగించి, అనుమతి లేని నిర్మాణం



**నరసన్నపేట, జూలై 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని పురుషోత్తం నగర్ కాలనీ వద్ద ఉన్న గ్రామపంచాయతీ చేతి పంపును తొలగించి నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు తెలియజేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం, అక్రమ నిర్మాణాలపై మేజర్ పంచాయితీ అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని, ప్రజా అవసరాలకు గతంలో పంచాయతీ నిర్మించిన చేతి పంపును తొలగించడం పట్ల చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు సంప్రదించగా ఎటువంటి సమాచారము అందించలేదు. నిర్మాణ అనుమతులుపై స్పందించలేదు.

# ప్రజా చైతన్యమే సోషల్ మీడియా ప్రధాన విధి..

**- పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి.**

**- సెల్ఫోనే సోషల్ మీడియా ప్రధాన ఆయుధం.**

**- యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య.**





**నరసన్నపేట, జూలై 13, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వానికి ఎల్లో మీడియా అండదండలు పూర్తిస్థాయిలో ఉన్నాయని, వైసిపి పార్టీకు ఉన్న ఒకే ఒక దన్ను సాక్షి మీడియా ప్రచారాలు నిలిపివేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ నేపథ్యంలో సోషల్ మీడియానే ప్రజల పక్షాన నిలబడుతూ ప్రధాన అస్త్రంగా పనిచేయాలని నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఆదివారం నరసన్న పేట వైసిపి కార్యాలయంలో ఆయన సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియా విభాగం ద్వారా ప్రజలకు చేరుఅవ్వాలని, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, కూటమి ప్రభుత్వ అన్యాయాలను సోషల్ మీడియా వేదికగా బహిరంగపరచాలని చైతన్య పిలుపునిచ్చారు. సోషల్ మీడియా కార్యకర్తలకు, నాయకులకు నియోజకవర్గంలో ధర్మాన కుటుంబం అండగా ఉంటుందని, భయాలకు తోవ లేకుండా ధైర్యంగా పార్టీ అభివృద్ధికి పని చేయాలని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, అధికారంలో లేనప్పుడే నాయకత్వ లక్షణాలు బయటపడతాయని, నాలుగేళ్ల పాటు జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ పార్టీకి సోషల్ మీడియా అండదండలు అందించేందుకు నిరంతరము కృషి చేయాలని, నరసన్నపేట నియోజకవర్గంలో కుల రాజకీయాలకు త్రోవ లేదని, వైయస్సార్సీపి పార్టీలో అంతా సమానమే మన అందరిదీ వైసీపీ కులం, పార్టీ బలోపేతమే మన లక్ష్యం అని కృష్ణ చైతన్య అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షం గొంతు నొక్కెయ్యడానికి ప్రయత్నిస్తుందని కూటమి ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు హామీలను ప్రశ్నిస్తే కేసులు పెట్టడం చేస్తుందన్నారు. ఇటువంటి కేసులకు ఏ సోషల్ మీడియా కార్యకర్త భయపడాల్సిన అవసరం లేదని, వైఎస్ఆర్సిపి మీకు అండగా ఉంటుందని, మీ వెంటే మేము ఉంటామని చైతన్య హామీ ఇచ్చారు. ఎల్లో మీడియా సహకారంతో కూటమి ప్రభుత్వం రెచ్చిపోతుందని,సోషల్ మీడియానే వైయస్సార్సీపి పార్టీకి ఉన్న ఏకైక అస్త్రంగా భావించి, చేతిలో ఉన్న సెల్ ఫోనే పాశు పశాస్త్రంగా భావించి యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క సోషల్ మీడియా కార్యకర్తకు భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో కులం మతం అంటూ తర తమ బేధాలు ఉండవని పనిచేసే ప్రతి సోషల్ మీడియా కార్యకర్తకు గుర్తించడం జరుగుతుందని ఆయన చెప్పుకుచ్చారు. అనంతరం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి బోర నర్సునాయుడు మాట్లాడుతూ సోషల్ మీడియా బలోపేతానికి అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపీపీ అరంగి మురళీధర్, నియోజకవర్గ సోషల్ మీడియా అనుబంధ విభాగం అధ్యక్షులు పంగ వెంకటరమణ, రాష్ట్ర వైసిపి విభాగం కార్యదర్శి చింతు రాఘవరావు, నరసన్నపేట పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బగ్గు రమణయ్య తోపాటు నాలుగు మండలాల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ,సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, జూలై 13, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం గార మండలం రామచంద్రపురం పంచాయతీ 8,9,10 బూతులలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధినీ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు . తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం, జూలై 13, మేజర్‌న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదా రులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్థిక పరిస్థితుల్లో కిడ్నీ అమ్మేందుకు ప్రయత్నం

**- వారించిన స్నేహితుడు**

**- పోలీసులకు సమాచారం**

**- ఆ వ్యక్తికి కౌన్సిలింగ్ చేసిన పోలీసులు**

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

తన ఇంటి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తన కిడ్నీ అమ్మాలని ఒక వ్యక్తి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అనుకున్నది తడవగా తన స్నేహితుడిగా కలిసి ఏలూరు నుంచి విశాఖ రావడం జరిగింది. అసలు విషయం తెలిసిన మరో స్నేహితుడు కిడ్నీ అమ్మాలని తీసుకున్న నిర్ణయం పై మండిపడి వారించే ప్రయత్నం చేశాడు. ఇంతలో పోలీసులకు సమాచారం అందడంతో వారిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రశ్నించగా కిడ్నీ అమ్మాలని చేస్తున్న ప్రయత్నం వాస్తవమేనని తేలింది. కానీ అందుకు సంబంధించి విశాఖలో ఎవరిని కూడా వాళ్ళు కాంటాక్ట్ కాలేదని తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి వెనక్కి పంపించడం జరిగింది. ఇక వివరాల్లోకి వెళితే..గత నెల 30న ఉదయం 9 గంటలకు అక్కయ్యపాలెం లో ఉన్న బేకన్ హోటల్ వారి నుండి ఎవరో ఇద్దరు వ్యక్తులు ఇక్కడ కిడ్నీ కోసమని చర్చించుకుంటారని పోలీస్ కు సమాచారం ఇవ్వడం జరిగింది. వారిద్దరని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి విచారించడం జరిగింది. వీరిద్దరూ ఏలూరుకు చెందిన కట్టా రంగబాబు, (36), సిహెచ్ యేసు రాజు( 30)లుగా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ స్నేహితులు. వైజాగ్ లో ఒక వ్యాన్ ఉంది తీసుకొని రావాలని రంగ బాబు,ఏసు రాజు తో చెప్పి ఇక్కడకు తీసుకు రావడం జరిగింది. యేసు రాజుకు అనుమానం వచ్చి రంగబాబు ను వ్యాన్ కోసం అని చెప్పి హోటల్ కి ఎందుకు తీసుకొచ్చావని ప్రశ్నించగా, రంగబాబు తన ఆర్థిక పరిస్థితి బాగోలేదని తన కిడ్నీ లు అమ్మేద్దామని అనుకుంటున్నట్లు సమాధానం చెప్పాడు. ఈ విషయం ఇంట్లోవారికి చెప్పావా అని అడగగా అతను చెప్పలేదని మరోసారి సమాధానం ఇచ్చాడు. వెంటనే రంగబాబు భార్యకు ఫోన్ చేయగా ఆమె మందలించడం జరిగింది. ఇంతలో వీరిద్దరి సంభాషణలు విని, హోటల్ వారు పోలీస్ లకు సమాచారం ఇచ్చారు. వీరిద్దరితో ఇతరులు ఎవ్వరూ కలవ లేదని, వారు వేరే ఎవ్వరికీ కాంటాక్ట్ చేయ లేదని, ఎటువంటి అనుమానం గానీ, గానీ లేనట్లు పోలీసు విచారణలో వెల్లడైంది. పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అయితే దీనిపై ఇంకా విచారణ కొనసాగిస్తున్నామని స్థానిక పోలీసులు చెబుతున్నారు.

## అభివృద్ధి సంక్షేమం సమపాలల్లో... ఎమ్మెల్యే పల్లా



**పెదగంట్యాడ, జూలై 13, మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలల్లో అందించినప్పుడే ఆశించిన ప్రగతి సాధ్యపడుతుంది అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 65 వ వార్డు ప్రియదర్శిని కోలనీ వద్ద వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో రూ. 5 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక సమస్యలైన ఇళ్ల పట్టాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. తన పదవీ కాలంలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. కూటమి నాయకులు నిత్యం ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని తన దృష్టికి తేవాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు కష్టించి పని చేస్తున్నారని తెలిపారు. వార్డులో మౌలిక సదుపాయాలతో రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,వార్డు అధ్యక్షుడు రట్టి వాసు,నాయకులు కృష్ణ,రెయ్యి రత్నం, స్వరూపారాణి, సుజాత, జగదీష్, మంగ, ఉమ,రాజు,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## డా.ఆర్ఎస్ నాయుడుకు సేవా సంస్థ బిరుదు ప్రధానం



**ఆరిలోవ, జూలై 13, మేజర్‌న్యూస్:** తెలుగు కళారత్నాలు, సాంస్కృతిక సేవా సంస్థ సీఈవో యూవీ రత్నం ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ ఆశీస్ స్టూడియోలో ఈ నెల 10న గురుపూర్ణిమ సందర్భంగా గురుపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురిని 'సేవా సామ్రాట్' బిరుదుతో ముఖ్య అతిధులచే సత్కరించారు. అవార్డుకు ఎంపికైన ఆరిలోవ ప్రాంతానికి చెందిన నాయుడు పోలీ క్లినిక్ నిర్వాహకులు డా. ఆర్ఎస్ నాయుడు ఆ రోజు కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. ఆయన అవార్డును విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,సేవా సామ్రాట్ అవార్డు పొందిన డా. నేమాల హేమసుందరరావు స్వీకరించి ఆ సంస్థ సీఈవో యూవీ రత్నం అనుమతితో ఆదివారం మధ్యాహ్నం ఆరిలోవ లోని నాయుడు పోలీ క్లినిక్ నందు డా. ఆర్ ఎస్ నాయుడుకు సేవా సామ్రాట్ అవార్డు, సర్టిఫికెట్ అందచేసిదుస్సాలు వాతోసత్కరించి అభినందించారు.

## సుపరిపాలన కూటమితోనే సాధ్యం

**వార్డ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్)**



**గాజువాక, జూలై 13, మేజర్‌న్యూస్:** సుపరిపాలన కూటమి తోనే సాధ్యమని వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. రమాదేవి మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కూటమితోనే సాధ్యమని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్నారని, పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి లు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 66వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు

**గాజువాక, జూలై 13, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గంలోని 66వ వార్డు పరిధిలోని పోలింగ్ బూత్ లలో ఆదివారం సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు ఆధ్వర్యంలో క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏడది పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిందని తెలిపారు.



# చిన్న శ్రీను ఆధ్వర్యంలో వైసీపీ భీమిలి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం




**మధురవాడ, జూలై 13, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా ఎండాడ వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో బాబుషూరిటీ మోసం గ్యారంటీ పేరున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు నేతృత్వం లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు కె కె రాజు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశీలిలకులు కదిరి బాబురావు,తైనాల విజయకుమార్ ,కరణం ధర్మశ్రీ హాజరయ్యా రూ. గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం లో బాబు షూరీటి మోసం గ్యారంటీ కార్యక్రమం కు జిల్లా ,మండల స్థాయి నాయకులు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరారు. ఇప్పుడు ప్రజలు కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలకు బలయ్యారు. తమ తప్పు తెలుసుకున్నారు మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా కావాలని కోరుతున్నారని అన్నారు. భీమిలి నియోజక విస్తృత స్థాయి సమావేశం చూస్తుంటే మనమే అధికారంలో ఉన్నట్లుంది. మనం అధికారం కోల్పోవడానికి ముఖ్యకారణం మన ధీమా యే ఇచ్చిన అన్ని హామీలు 4 సంవత్సరంలోనే నెరవేర్చడం తో నాయకులలో కార్యకర్తలలో ధీమా వచ్చింది. రాష్ట్రం లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది. పథకాలు అన్ని నేరుగా ప్రజలకు చేరడం వల్ల కార్యకర్తలకు తగిన గుర్తింపు రాలేదని జగన్ మోహన్ రెడ్డి అర్థం చేసుకున్నారు. రానున్న రోజుల్లో కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాబోయే ఎలెక్షన్లో మజ్జి శ్రీనివాసరావు గెలుపు ఖాయం అని కార్యకర్త స్థాయి నుండి పై స్థాయి వరకు చిన్న శ్రీను అంటే మంచి అభిమానం ఉంది. ఉచిత బస్సు తుస్సుమంది జిల్లా వారికే అంటే అది మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుందని ఎద్దేవా చేశారు. చిన్న శ్రీను మాట్లాడుతూ 2024 లో పరాజయం తో మనం నిరాశ నిస్పృహ లో ఉన్న సమయం లో నన్ను జగన్ మోహన్ రెడ్డి భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త గా నియమించారు. నన్ను మీరు ఆదరిస్తున్న తీరు చూస్తుంటే మీరు జగన్మోహన్ రెడ్డి నీ మళ్లీ ముఖ్య మంత్రి గా చూడాలని ఎంత కసిగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కూటమి ప్రభుతం వచ్చి సంవత్సరం అయిన ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బాబు షూరీటి మోసం గ్యారంటీ కార్యక్రమం మనం ప్రజల వద్దకి వెళ్ళి వారి స్పందన తెలుసుకోవాలి అని కోరారు. గత ప్రభుత్వంలో ప్రజలు పొందిన లబ్ధి ని కూటమి ప్రభుత్వం లో వారు ఎంత కోల్పోయారో తేడాలు ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం లో శాంతి భద్రతలు కరువయ్యాయి విశాఖపట్నానికి డ్రగ్స్ మాఫియా వచ్చింది మహిళలకు రక్షణ కరువైంది భూ కబ్జాలు ఎక్కువయ్యాయి. భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి అమడ దూరంలో ఉంది. కొత్త పెన్షన్ ఇవ్వక పోగ పాత పెన్షన్ లను తీసివేశారు. నేను కార్యకర్త గా ఉండడానికే ఇష్టపడతాను అధికారాలు నేను చూడంధి కాదు. కార్యకర్తకు కష్టం అంటే ఏ సమయంలో అయినా అందుబాటులో ఉంటాను. చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షరాలు సిరమ్మ నాయకులను కార్యకర్తలను సమన్వయ పరుస్తూ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. నియోజకవర్గం లో వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, పోతిన హనుమంతరావు, బొట్ట అప్పలరాజు ,గుడ్ల పోలిరెడ్డి ,అనిల్ కుమార్ రాజు ,సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్ మారుతీ ప్రసాద్ ,పిల్లా సూరిబాబు ముందుండి రాజేశ్వరి బంక సత్యం ,వాసురాజు మరియు జిల్లా నాయకులు ,నియోజక వర్గం లో అన్నిమండలల్లోని పార్టీ అధ్యక్షులు జడ్పీటీసీ లు ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, జులై 13, మేజర్ న్యూస్:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి.. ఆడబిడ్డ నిధి.. విషయంలో అధ్యయనం జరుగుతుందని, తొందర్లోనే లబ్ధిదారులకు అందిస్తామని ఆయన తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జీవీఎంసీ 7 వ వార్డు స్వతంత్ర నగర్ లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీలను వచ్చే నెల నుంచి అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు పెంచామని.. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందజేశామని చెప్పారు. స్వతంత్ర నగర్ లో తమ ఇంటి స్లాబ్ సరిగా లేక వర్షపు నీరు కారుతుందని, ప్రభుత్వం తరపున సాయం చేసి ఆదుకోవాలని ఒక మహిళ ఎమ్మెల్యేను కోరగా, సమస్య పరిష్కారానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, టీడీపీ నాయకులు పిల్లా వెంకట్రావు, అచ్యుతరావు, మొల్లి లక్ష్మణరావు, మామిడి దుర్గారావు, గరే గుర్నాథ్, జానకిరామ్, నాగోతి సూర్యప్రకాష్, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం





**విశాఖపట్నం, జులై 13, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జులై 14వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## నేడు గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం

**లక్కవరపు కోట, జులై 13, మేజర్ న్యూస్:** మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ విశాఖ అరుకు ప్రధాన రహదారి పక్కన గల శ్రీ వెంకట సాయి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్ కోట మండలం విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గెదెల శ్రీనివాసరావు తెలిపారు ఈ సమావేశం మాది ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని మండలంలోని వైఎస్ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు

## విద్యాసంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం క్రైమ్, జూలై 13, మేజర్ న్యూస్: జిల్లాలో విద్యాసంస్థలకు సమీపంలోని పాన్ షాపుల్లోను, కిరాణా షాపుల్లో సిగరెట్స్, నిషేధిత ఖైనీ, గుట్కాలు, మత్తు కలిగించే ఇతర పొగాకు వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 13న హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' పేరుతో స్థానిక పోలీసులు, ఈగల్, ఎస్బీ పోలీసులు సంయుక్తంగా విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో పాన్ షాపులు, కిరణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఇందులో భాగంగా గత ఐదు రోజులుగా జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలకు సమీపంలోని పాన్ షాపులు, కిరాణ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో భాగంగా విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులను విక్రయించిన 512మంది వ్యాపారులపై కోటా చట్టం (ది సిగరెట్స్ అండ్ అదర్ పొగాకు ప్రొడక్ట్స్ 2003 చట్టం) ప్రకారం కేసులు నమోదు చేసి, వారిపై రూ.1,13,900/- లను జరిమానాగా విధించామన్నారు. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా పొగాకు ఉత్పత్తులు వలన కలిగే అనర్థాలను తగ్గించేందుకు, విక్రయాలు, ప్రచారంను, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంను నియంత్రించుటకు కోటా చట్టంను 2003లో భారత ప్రభుత్వం అమలులోకి తీసుకొని వచ్చిందన్నారు. విద్యాలయాలకు దగ్గరలో ఉన్న పాన్ షాపుల్లోను, కిరాణ షాపుల్లో పొగాకు ఉత్పత్తులను విక్రయించడం వలన విద్యార్థులు వీటిని వినియోగించేందుకు అలవాటుపడి, వక్ర మార్గంలో ప్రయాణించే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పొగాకు ఉత్పత్తులను విక్రయించకుండా చర్యలు చేపట్టేందుకు వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ తరహా దాడులు భవిష్యత్తులో మరింత విస్తృతం చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టం చేసారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో గత ఐదు రోజులుగా చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ ను సంబంధిత సీఐలు, ఎస్ఐలు పాల్గొనగా, సంబంధిత డిఎస్పీలు స్పెషల్ డ్రైవ్ ను పర్యవేక్షించారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి, జూలై 13, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు, ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గవిడివీధిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అంతకుముందు గవిడి వీధిలో రూ.20.88 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, మీసాల కాశి, సబ్బి సోనియా, కె సత్యనారాయణ, వి శ్రీరాముల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు

### ఒన్ డిస్ట్రిక్ట్...ఒన్ ప్రొడక్ట్ క్రింద ఎంపిక

### నేడు ఢిల్లీలో అవార్డును అందుకోనున్న కలెక్టర్



**విజయనగరం కలెక్టరేట్, జులై 13, మేజర్ న్యూస్:** ఇప్పటికే దేశవిదేశాల్లో విశేష ప్రచుర్యం పొందిన బొబ్బిలి వీణకు మరో అరుదైన గుర్తింపు లభించింది. ఒన్ డిస్ట్రిక్ట్... ఒన్ ప్రొడక్ట్ (ఓడిఓపి) క్రింద బొబ్బిలి బహుమతి వీణ ఎంపికయ్యింది. ఓడిఓపి అవార్డుకు రాష్ట్రం నుంచి 7 జిల్లాలకు చెందిన ఉత్పత్తులు ఎంపిక కాగా, మన బొబ్బిలికి చెందిన నమూనా వీణ ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ పురస్కారాన్ని అందుకొనేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఢిల్లీ వెళ్లారు. కొత్తఢిల్లీ ప్రగతి మైదానంలోని భారత్ మండపంలో సోమవారం జరిగే కార్యక్రమంలో ఓడిఓపి అవార్డును కలెక్టర్ అందుకోనున్నారు. బొబ్బిలి వీణకు దేశవిదేశాల్లో ఎనలేని ఖ్యాతి ఉంది. బొబ్బిలి వీణ' అని విస్తృతంగా పిలువబడే బొబ్బిలి నుండి వచ్చిన సాంప్రదాయ 'సరస్వతి వీణ' విలక్షణమైన స్వరాలకు ప్రసిద్ధి చెందింది. అలాగే సర్వస్వతి వీణను పోలిఉండే చిన్నపాటి వీణను బహుమతిగా, జ్ఞాపికగా ఇవ్వడం విశ్లతరబడి సంప్రదాయంగా వస్తోంది. దేశంలోనే కాకుండా అంతర్జాతీయ సమావేశాలు, సదస్సుల్లో సైతం బొబ్బిలి నమూనా వీణలను జ్ఞాపికలుగా ఇవ్వడం జరుగుతోంది. బొబ్బిలి వీణ బొమ్మలతో పోస్టల్ స్టాంపులు, నాణేలు కూడా ముద్రితమయ్యాయి. ఇతర రాష్ట్రాలకు సైతం బొబ్బిలి వీణలు ఎగుమతి అవుతున్నాయి. ఢిల్లీలో జరిగిన జి-20 సదస్సులో, విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్లో సైతం బొబ్బిలి వీణ ప్రదర్శనలు జరిగాయి. అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్ ఈ వీణను చూసి ముచ్చట పడ్డారు. బొబ్బిలి వీణకు ఇప్పటికే మన కేంద్ర ప్రభుత్వం నుంచి భౌగోళిక గుర్తింపు కూడా లభించింది. బొబ్బిలి పట్టణానికి సమీపంలోని గొల్లపల్లి వీణల తయారీకి ప్రసిద్ధి చెందింది. వీణల తయారీ ఒక అరుదైన హస్త కళగా గుర్తింపు పొందింది. ఈ గ్రామంలోని దాదాపు 300 కుటుంబాలు గత 100 సంవత్సరాలకు పైగానే తమ జీవనోపాధి కోసం వీణల తయారీలో నిమగ్నమై ఉన్నాయి. బాడంగి మండలం వాడాడలో కూడా ప్రస్తుతం వీణలు తయారవుతున్నప్పటికీ, వాటికి కూడా బొబ్బిలి వీణలుగానే పరిగణిస్తున్నారు. వీటి తయారీకి పనస మరియు సంపంగి కలప చెక్కను ఉపయోగిస్తారు. వీణల తయారీకి కలప కొరతను నివారించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తృతంగా పనస చెట్లను పెంచాలని ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించింది. ఓడిఓపి క్రింద బొబ్బిలి వీణకు గుర్తింపు లభించడంతో, వీటి ఖ్యాతి మరింత ఇనుమడిస్తుందనడంలో సందేహం లేదు.

## గిరిజనులందరు ఏక తాటిపై ఉండాలి



**పాలకొండ, జూలై 13, మేజర్ న్యూస్:** శ్రీ వాసవి కళ్యాణ మండపంలో పాలకొండ నియోజవర్గ ఎమ్మెల్యే అధ్వర్యంలో గిరిజన జేఏసీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ గిరిజన గ్రామాల్లో గత ప్రభుత్వం చేసిన జీవో నెంబర్ 3 కాలయాపన చేశారన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని మన గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఎక్కువ ఉందని విడతల వారీగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం గల కారణం జేఏసీలు నేను కలిసి ఒకే తాటిపై నడిస్తే గిరిజన గ్రామాలు సశ్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు మన నియోజకవర్గంలో గిరిజనులు పేదరికంలో ఎక్కువ ఉన్నారని వారు పండించే పంటలకు గిరాకీ వచ్చేలా చర్యలు చేపడతానని మనమందరం సఖ్యతగా ఉండాలని నేను ప్రభుత్వంతో పోరాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని మీ అందరికీ మాట ఇస్తున్నాను వచ్చే ఆదివాసీయ దినం మనమే జరుపుకుందాం మన సాంప్రదాయబద్ధంగా మన ఫోటోలు మనమే ముద్రించుకుందాం మన పండగకు వేరే వాళ్ళ ఫోటోలు ముద్రించడం అనేది మన గిరిజన సాంప్రదాయాన్ని చట్ట విరుద్ధంగా గత ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం నాయకులు ఆరిక మన్మధ రావు, కుసిమి శ్రీను, కాంత రావు పాల్గొన్నారు.

# రైతులు పంటలకు బీమా చేయడంతో ప్రయోజనం

## జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జూలై 13, మేజర్ న్యూస్ :** రైతులు పంటలకు బీమా చేయడంతో ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులకు పంట భీమా పథకాన్ని అమలు చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆదివారం వ్యవసాయ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. బీమాపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులకు తక్కువ ప్రీమియం చెల్లింపుతో బీమా పథకం అమలు జరుగుతుందని ఆయన చెప్పారు. ఫసల్ బీమా యోజనను ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, టాటా ఏఐజి ఇన్సూరెన్స్ కంపెనీలు ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వలన పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించే పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులు అందరూ బీమా పథకంలో చేరడానికి అర్హులని ఆయన తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వ్యాధుల వల్ల కలిగే పంట నష్టాలకు ఈ పథకం రైతులకు ఆర్థిక సహాయం, బీమా కవరేజీని అందిస్తుందన్నారు. ఎంపిక చేసిన పంటలకు బీమా చేసిన మొత్తానికి రెండు శాతం, వాణిజ్య - ఉద్యాన పంటలకు 5 శాతం చెల్లించాలని చెప్పారు. వాస్తవ ప్రీమియంలో రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని బీమా సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని ఆయన తెలిపారు. రైతులు వరి పంటకు ఆగస్టు 15వ తేదీ లోగా, మొక్కజొన్న పంటకు జూలై 31వ తేదీ లోగా ప్రీమియం చెల్లించాలని చెప్పారు. పత్తి, అరటి పంటల బీమా జూలై 15వ తేదీ లోగా చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వరి పంటకు ఎకరాకు రూ.40 వేలు ప్రీమియం చెల్లించాలని, అయితే రైతులు తమ వాటాగా రూ.8 వందలు చెల్లిస్తే సరిపోతుందని, మిగిలిన మొత్తం ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు రూ.33 వేలు కాగా రైతు వాటా రూ.330 అన్నారు. పత్తి పంటకు ఎకరాకు రూ.1923 ప్రీమియం కాగా రైతు వాటా క్రింద రూ.98 చెల్లించాలని, అరటి పంటకు రూ.3036 కాగా రైతు వాటా క్రింద రూ.152 చెల్లించాలని ఆయన చెప్పారు. రైతులు ప్రీమియంను తమ సమీపం లోని కామన్ సర్వీస్ సెంటర్ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్/ పిఏ / పోస్ట్ ఆఫీసుల ద్వారా రైతుల ఆధార్, భూమి/కౌలు కార్డు, పంట వేసిన ధ్రువ పత్రాన్ని, బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్ లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి రసీదు పొందవచ్చన్నారు. నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా నేరుగా వెబ్సైట్లో / మొబైల్ అప్ ద్వారా కూడా నమోదు కావచ్చని ఆయన పేర్కొన్నారు. రైతులు ఎటువంటి దళారులని, మధ్య వర్తులని నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. పంట వేసిన ధ్రువపత్రం జారీ నిమిత్తం కూడా ఎటువంటి మొత్తాన్ని రైతు సేవ కేంద్రం లోని సిబ్బందికి చెల్లించనవసరం లేదని ఆయన చెప్పారు. చివరి నిమిషంలో ఏర్పడే రద్దీ, అనూహ్యంగా తలెత్తే సాంకేతిక సమస్యలు దృష్టిలో ఉంచుకుని రైతులు గడువు తేదీ ముందుగానే తమ ప్రీమియం చెల్లింపు చేసి తగు రసీదు పొందాలని సూచించారు. బీమా వేసిన పంట వివరాలు ఇ - పంట లో సక్రమంగా నమోదు అయ్యాయో లేదో సరిచూసుకోవాలని ఆయన కోరారు.తద్వారా దరఖాస్తుల పూర్తి ఆమోదం సులభంగా జరుగుతుందన్నారు.




# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జులై 13, మేజర్ న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో చెముడుగూడ, అడ్డంగూడ, తాటిశీల, గ్రామాల్లో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరీకి టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారనీ, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం ఇచ్చామన్నారు.అలాగే మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతుమన్నారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కద్రక కళావతి, మాజీ సర్పంచ్ రామారావు, తెదేపా నాయకుడు కొండలరావు, భాస్కర్ రావు, సదానంద్, రవి, శ్రీను, ఈశ్వర్, మంగయ్య, ప్రకాష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె



**పాలకొండ, జూలై 13, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని పాలకులు చెప్పినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదని చర్చలు పేరు మీద గత పది నెలల నుండి కాలయాపం జరుగుతుందని అందుకే సమ్మె చేస్తున్నట్లు నగర పంచాయతీ గౌరవ అధ్యక్షులు దావాలరమణారావు అన్నారు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా జులై 12వ తేదీ అర్ధరాత్రి ఇంజనీరింగ్ విభాగ కార్మికులు సమ్మె చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షరతులు లేకుండా తల్లికి వందనం తో పాటు కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలన్నారు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని పెంపు క్యాటగిరి నిర్ణయ విషయంలో కూడా జరిగిన పొరపాట్లు సరిదిద్దామన్నారు గత 17 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు జీవోలు ఇవ్వాలని అమలు సంబంధిత మంత్రి కార్మిక సంఘాలతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి సమ్మె విరమించేలా చూడాలన్నారు ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తక్షణమే మున్సిపల్ కార్మికుల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో వై హరిబాబు ఎస్ బాబురావు పి రమేష్ ఐ రాజు కె రాజేషు నర్సింగరావు రాము సంజీవి వేణు తదితరులు ఉన్నారు.

# జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రంజిత్ కుమార్



**గుమ్మలక్ష్మీపురం, జూలై 13, మేజర్ న్యూస్:** జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి.రంజిత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జులై 12,13 తేదీల్లో కడప జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహా సభల్లో ఈ మేరకు రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. పార్వతీపురం మన్యంలో జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలు విస్తృతం చేస్తామని తెలిపారు.

# గౌడు వీధిలో వైద్య శిబిరం



**కురుపాం, జూలై 13, మేజర్ న్యూస్:** కురుపాం గౌడు వీధిలో రావాడ రామభద్రపురం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చీకటి శంకరరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు సరఫరా చేశారు. జ్వరాలపై అవగాహన పరిచారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అందరికీ మలేరియా పరీక్షలు నిర్వహించమని ఎటువంటి మలేరియా పాజిటివ్ లు రాలేదని, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు మాత్రమే ఉన్నాయని అన్నారు. వైరల్ జరాలు ఉన్న ప్రాంతంలో ఇంటింటికి వైద్య సిబ్బంది చేత సర్వే నిర్వహిస్తున్న మన్నారు ఇటువంటి వ్యాధులు వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు

# కొత్తూరు రామమందిరంలో భజన కార్యక్రమం



**గరుగుబిల్లి, జులై 13, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలోని ఎగువ వీధి రామ మందిరంలో శనివారం రాత్రి భజన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఎగువ వీధి రామమందిరంలో నిర్వహిం చిన భజన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భజన గీతాలను ఆలపించారు.ఎగువ వీధి రామ మందిరంలో ప్రతి శనివారం భజన కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని రామ మందిరం కమిటీ సభ్యులు పెద్దింటి శ్రీధర్ తదితరులు తెలిపారు.భజన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద మును అందజేస్తున్నామని పెట్టింది శ్రీధర్ వెల్లడించారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## బీజేపీలో చేరిన తిరుపతిరావు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 13, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం కళింగ వైశ్య సీనియర్ సంఘ సభ్యులు, కోర్ కమిటీ సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు బొరిగి తిరుపతి మాస్టర్ ఆదివారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా బీజేపీ కండువా వేసుకొని పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ, ప్రధాని మోదీ నాయకత్వం నచ్చి బీజేపీ లోకి చేరినట్టు ఆయన తెలిపారు. ఇకపై బిజెపిలో క్రమశిక్షణ కలిగిన సైనికునిగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల అధ్యక్షులు అశోక్, కొమరాడ మండల అధ్యక్షులు సురేష్, గుమ్మలక్ష్మీపురం బిజెపి నాయకులు దివాకర్, నాయకులు మద్ది దొరబాబు, కే.అప్పలస్వామి,ఎన్. భాస్కరరావు, మజ్జి ప్రసాద్,గౌతమ్, సతీష్ పాల్గొన్నారు.

## ఎంఈఓ-1కు బదిలీలు వెంటనే చేపట్టాలి

**గుమ్మలక్ష్మీపురం, జూలై 13 (మేజర్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మండల విద్యాశాఖాధికారి- 1 లకు వెంటనే బదిలీలు చేపట్టాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు లేఖ ద్వారా వినతి పంపించినట్లు ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు. ఆదివారం లేఖను పత్రికలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లా డుతూ.. ఎంఈఓ -1 లకు 2017 నుండి గత ఎనిమిదేళ్లుగా బదిలీలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాస్తవా నికి ఐదేళ్లు ఒకే చోట పని చేసిన అధికారులకు తప్పనిసరిగా బదిలీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అన్ని శాఖల్లో బదిలీలు నిర్వహించారని, అయితే ఎంఈఓ లకు మాత్రం ఇంతవరకు నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయమై మంత్రి లోకేష్ కు కూడా ఇటీవల తమ అసోసియేషన్ పక్షాన ప్రాతి నిధ్యం చేయడం జరిగిందని, మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. అదే విధంగా ఎంఈఓ 1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ లేకపోవడం వల్ల కూడా చాలా ఇబ్బందిగా ఉందన్నారు. కావున ఎంఈఓ1 లకు బదిలీలు, సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించడంలో జాప్యం చేయకుండా విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవ తీసుకుని, తమకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ బుక్కా లు తెలిపారు.

## తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ యశస్విని కలిసిన నేతలు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 13, మేజర్ న్యూస్:** రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తూర్పు కాపు ఆత్మీయ సమావేశంలో ఆమెను ఏజెన్సీ తూర్పు కాపు సంక్షేమ సంఘ అధ్యక్షుడు కొనిశ మన్మధరావు, ఉపాధ్యక్షుడు సొంటేన రాజేష్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు తూర్పు కాపు వర్గానికి సంబంధించిన సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో తూర్పు కాపు యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కార్పొరేషన్ ప్రత్యేక పథకాలు తీసుకురావాలని కోరారు. చైర్మన్ యశస్వి స్పందిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా తూర్పు కాపు వర్గాన్ని ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్పొరేషన్ ద్వారా పలు ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామని, పేద కుటుంబాలకు సాయం, స్వయంసహాయక వర్గాల కోసం రుణ సౌకర్యాలు, ఉద్యోగ నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల కోసం ప్రత్యేక కార్యావరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తూర్పు కాపు సంఘాల నాయకులు,యువత పాల్గొన్నారు.

## అన్నదాన సత్రంకు అయ్యప్ప స్వామి సేవా సంఘం విరాళం



**గరుగుబిల్లి,జూలై 13, మేజర్ న్యూస్:** తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన సత్రం మొదటి అంతస్తు నిర్మాణం నిమిత్తం తోటపల్లి శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు విరాళమును అందజేశా రు. ఈమేరకు అన్నదాన సత్రం మొదటి అంతస్తు నిర్మాణానికి సంబంధించి ఆదివారం సంతోష పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబా బు), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధాకృష్ణ, గురుస్వామి తోట నారాయణరావు, జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ దొల్లు పారినాయుడు, గోశాల దాత గోకవరపు శ్రీనువాసరావు, ట్రస్టీ సంకా గౌరీశంకర్రావు తదితరులు కొబ్బరి కాయలు కొట్టి శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మర్కొండ ఫకీరునాయుడు,మర్కొండ వాసు దేవరావు,తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు(రాంబాబు) మాట్లాడుతూ అన్నదాన సత్రం మొదటి అంతస్తు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్ట నున్నామని తెలిపారు.

## పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల యూనిట్ అధ్యక్షులుగా అర్జున్



**గరుగుబిల్లి, జూలై 12, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహణలో భాగముగా ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో పార్వతీ పురం తాలుకా యూనిట్ అధ్య క్షులుగా రెండవసారి నాలి అర్జున రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ ఎన్నికలను పార్వతీపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో జరిగాయి. ఈసందర్భంగా పార్వతీపురం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా గరుగుబిల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న నాలి అర్జున రావు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్య క్షులుగా పార్వతిపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పని చేస్తున్న జి పల్లుణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా పి ఆర్ ఐ సబ్ డివిజన్ లో సీనియర్ సహాయకులుగా పని చేస్తున్న వై జయప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా పార్వతీపురం ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ విభాగంలో జూనియర్ సహాయకులుగా పని చేస్తున్న ఎం శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్ గా ఎన్ సంతోష్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా ఎం మాలతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ చంద్రమౌళీశ్వరరావు, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్లుగా సంతోష్ కుమార్, బి రమేష్ పాత్రుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంత రం జరిగిన సమావేశంలో పార్వతీ పురం తాలూకా యూనిట్ అధ్యక్షులు నాలి అర్జునరావు మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉదయం 9 గం నుండి 10 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారిగా ఏ రమణమూర్తి వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా వి రాంబాబు వ్యవహరించారు. ఈఎన్నికలలో పార్వతీపురం, కొమరాడ, గరుగుబిల్లి మండలాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వశాంతి మంత్ర హోమములు



**పార్వతీపురం,జూలై 13, మేజర్ న్యూస్ :** శ్రీ సూర్య పీఠంలో భానువార ప్రయుక్త సౌర దీక్షలో సూర్య నమస్కారములు, సౌరారుణ పారాయణ సహిత హోమము, రుద్రమన్యుసూక్త మంత్ర హవనము, సుదర్శన హోమము ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం మరియు మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సావిత్ర అర్క భాస్కర దేవతలకు పూజలు జరిగాయి నవనాగ అర్చన నవగ్రహ హోమములు విశ్వశాంతి మంత్ర హోమములు ఆదిత్య పంచాయతన మూర్తులకు స్వర్ణ కమలార్చనలు , కపిల గోపూజ, మహామృత్యుంజయ దీక్ష, సహస్ర లింగార్చనలు బ్రహ్మశ్రీ శ్రీ వేమకోటి నరహరి శాస్త్రి అధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద్ , వేమకోటి శివ శర్మ, వేమకోటి బద్రి శర్మ , డి.ఉమాశర్మ, టి.ఆర్.కృష్ణ శర్మ, కేశవ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మ దేవి పేట వద్ద రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**లక్కవరపుకోట, జూలై 13, మేజర్ న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట గ్రామం విశాఖ అరకు ప్రధాన రహదారి పై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందాడు కారు బైక్ డి కొన్న సంఘటన లో బైక్ పై వెళు తున్న వ్యక్తి కి తీవ్ర గాయాలు కావడం తో అధిక రక్త స్రావం కావడం తో ప్రమాదం జరిగిన వెంటనే మృతి చెందాడు దీనితో ఆ ప్రాంతం లో ట్రాఫిక్ అంత రాయం ఏర్పడింది విషయం తెలుసు కున్న ఎల్ కోట పోలీసులు సంఘటన గురించి సమాచారం తెలుసు కుని ట్రాఫిక్ ని క్లియర్ చేసి కేసు నమోదు చేసి బాడీ ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## వైసీపీ విస్తృత స్థా యి సమావేశంలో పాల్గొన్న చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)



**విజయనగరం టౌన్, జూలై 13, మేజర్ న్యూస్:** భీమిలి నియోజకవర్గం వై.యస్సార్. సీ.పి.పార్టీ కార్యాలయం, ఎండాడ నందు విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అధ్యక్షతన ఆదివారం నాడు సమావేశం జరిగింది. ఈ సమావేశం ప్రారంభం లో కీర్తి శేషులు డాక్టర్ శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమం లో రెండవ సారిగా పాల్గొన్న ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నాయకత్వ గుణాలు కలిగిన యువతకు పార్టీలో ప్రోత్సాహం కల్పిస్తున్న పరిస్థితుల్లో ఆమె హాజరు పలువురులో ఆసక్తిని రేకెత్తించింది.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అపూర్వ ఆదరణ



**నెల్లిమర్ల, జూలై 13, మేజర్ న్యూస్:** మండలంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి గ్రామాలలో అపూర్వ ఆదరణ లభించిందని వైస్ ఎంపీపీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ అన్నారు. నెల్లిమర్లలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లడారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయ కర్త బడ్డుకొండ అప్పలనాయుడుకి గ్రామాలలో ప్రజలు నిరాజనం పట్టారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి మోసపోయామని బడ్డుకొండకు తమగోడు విన్నవించుకున్నారని చెప్పారు.వైసిపి మండల అధ్యక్షులు, జెడ్పీసీ గదల సన్యాసినాయుడు అందరినీ సమన్వయం చేసి కార్యక్రమం విజయవంతం చేయడానికి దోహదపడ్డారని చెప్పారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైకాపా బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిన్నప్పన్న



**పూసపాటిరేగ, జూలై 13, మేజర్ న్యూస్:** వైకాపా బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బర్రి చిన్నప్పన్న ను రాష్ట్ర పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.. ప్రస్తుతం జిల్లా మస్కార సహకార సంఘం అధ్యక్షులుగా ఉన్న చిన్నప్పన్న కు తాజాగా వైకాపా అధిష్టానం పార్టీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకోవడంతో పార్టీ కి అంకితభావంతో, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేయనున్నట్లు ఈ సందర్భంగా బర్రి చిన్నప్పన్న తెలిపారు. తనకు రాష్ట్ర పదవి లభించడం పట్ల మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న ఈ సందర్భంగా చిన్నప్పన్న తెలిపారు

## నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత పుష్పశ్రీవాణికి లేదు: మధు



**గరుగుబిల్లి జులై 13 మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గం అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు పాముల పుష్పశ్రీవాణికి లేదని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు.మండల పరిధిలోని నాగూరు గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కురుపాం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి జరగలేదని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమిపాలనపై మాట్లాడే అర్హత మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పుష్ప శ్రీవాణికి లేదన్నారు.గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రహదారు లు, అభివృద్ధి , తదితర పరిస్థితుల ను గమనించిన ప్రజలు 11 సీట్లకు పరిమితము చేసిన విషయమును ఈసందర్భంగా మధుసూదనరావు గుర్తు చేశారు.అదే విధముగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు మిమ్మ ల్ని ఎందుకు ఓడించారని ప్రశ్నించా రు.గరుగుబిల్లి మండలంలో అంత ర్గత రహదారులు మొత్తం పాడై పోయినప్పటికీ కనీసం పట్టించు కోలేదని అయితే ఎవరికీ అవసరం లేని రోడ్డుకు రెండు కోట్లు వెచ్చించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశా రని ఈవిషయం ప్రజలందరికీ తెలియనిది కాదన్నారు.కురుపాం నియోజకవర్గంను అభివృద్ధి చేసేందుకు శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.మరమ్మతులకు గురైన రహదారులను ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరుకు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తగు చర్యలు చేపట్టడం జరుగు తోందని ఈసందర్భంగా మధుసూద నరావు పేర్కొన్నారు.

## చేతకాకపోతే , దమ్ము లేకపోతే నోరు మూసుకుని ఉండాలి

### మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ధ్వజం






**మక్కువ, జూన్ 13, (మేజర్ న్యూస్) :** టిడిపి నాయకులకు చేతకాకపోతే , చేవలేక పోతే , దమ్ము లేకపోతే నోరు మూసుకొని కూర్చోవల తప్ప , తప్పుడు విమర్శలు చేయరాదని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, తెలుగుదేశం నాయకులకు ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఆదివారం నాడు మక్కువ మండల కేంద్రంలో గల పద్మశ్రీ థియేటర్లో మండల పార్టీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు , జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావుల ఆధ్వర్యంలో మండల వైసీపీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ నాయకులు అసంబద్ధమైన తప్పుడు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 300 రోడ్లు తీసుకువస్తే అవి వారే తీసుకొచ్చినట్టు , అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే స్థానిక మంత్రివర్యులు ప్రచారం చేసుకున్నారు. మరి మీరు అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోతుంది 600 రోడ్లు తీసుకురావచ్చు కదా.! అని రాజన్న దొర విమర్శించారు. రాజకీయం అనేది నిరంతర ప్రక్రియ. అధికారం లో ఉన్న నాయకులు , ప్రతిపక్షాల విమర్శలను చిరునవ్వుతో స్వీకరించాలని తప్ప .! విమర్శలకు సరైన సమాధానం ఇవ్వలేక తప్పుడు వ్యాఖ్యలు చేయరాదని ఆయన హితుబోతు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. తమ స్వగ్రామైన పెద్దవలస పాఠశాల గురించి ఎన్నికల ముందు తెలుగుదేశం , జనసేన నాయకులు చాలా విమర్శలు చేశారు. తీరా ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చినప్పుడు పాఠశాలను నిర్మించలేక లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలుగుదేశం నాయకులకు చేతకాక , చేళలేక , దమ్ము లేక తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే గా , మంత్రిగా రాజన్నదొర ఉన్నట్టుగా వారు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. తమ స్వగ్రామైన పెద్ద వలస పాఠశాలకు నాడు నేడు కింద , తమ ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ మంజూరైనధులను విద్యా కమిటీ విద్యాశాఖ అధికారులు ఎందుకు సద్వినియోగం చేసుకోలేదో తెలియదని ఆయన అన్నారు. నాడు తాను మంజూరు చేసిన నిధులతో , నేడు తెలుగుదేశం పార్టీ అధికారం కొచ్చి 13 నెలలు కావస్తుంది మీరు పాఠశాల నిర్మించకుండా ప్రతిపక్షం పై విమర్శించడం మీ చేతగా తనానికి నిదర్శమని ఆయన టిడిపి నాయకుల పై ధ్వజమెత్తారు. మంజూరైన నిధులతో పాఠశాల నిర్మించుకోవడం చేతకాక ప్రతిపక్షాలపై బురద జల్లడం వారి అసమర్థతకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని , రాజన్న దొర ఎప్పుడైనా హామీ ఇస్తే.! దాన్ని నెరవేర్చరే తప్ప.! ఒక్క హామీని కూడా విడిచిపెట్టదని ఆయన అన్నారు. మీరు ఎన్నికల ముందు ప్రతి గ్రామానికి వెళ్లి ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని ఆయన టిడిపి నాయకుల ప్రశ్నించారు. మీరిచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేకపోయారని ఆయన ధ్వజమెత్తారు. రెండు నెలలు , మూడు నెలల్లో మక్కువ రోడ్లు పనులు చేసేస్తామన్నారు. ఏడ దాటిపోయిన ఎందుకు చేయలేకపోయారని ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులను ప్రశ్నించారు.? కేవలం ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి తప్పుడు వాగ్దానాలతో ఓట్లు దండుకున్నారే తప్ప.! చేసేది ఏమీ లేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్నది మీరే , ఎమ్మెల్యే మీరే కదా.! మంత్రి మీరే కదా ఇప్పుడు ఎందుకు చేయలేకపోయారని ఆయన ధ్వజమెత్తారు. మక్కువ మెయిన్ రోడ్ కోసం తమ ప్రభుత్వం హయాంలో 55 కోట్లు తీసుకురాను జరిగింది. తీరా ఎన్నికలు రావడంతో పనులు చేయలేకపోయాం. అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన మీరు ఎందుకు చేయలేకపోయారని ఆయన ప్రశ్నిస్తున్నారు.? టిడిపి నాయకులు చేసిన మోసాలను ప్రజల గ్రహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మండల వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చదువును మించిన ఆస్తి లేదు :ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట జూలై 13, మేజర్ న్యూస్:** సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఉపాధ్యాయలకు తల్లిదండ్రులకు సూచించారు.ఆదివారం జమ్మదేవి పేట కేంద్రం గా పని చేస్తున్న కొత్తవలస మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాల లో ప్రిన్సిపాల్ యూ విజయ కుమార్ పాత్రో అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే ముఖ్య అతిది గా పాల్గొన్నారు ఈ సందర్బంగా విద్యార్థిని లకు తన సొంత నిధులు రూ.1,30,000/- లతో 100 పరుపులను విద్యార్థులకు అందించడం జరిగిందిఆలాగే కూటమి ప్రభుత్వం ద్వారా వచ్చిన సర్వే పల్లి రాధా కృష్ణ విద్యా కిట్లు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ" గతంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు వారసత్వంగా ఎక్కువ మొత్తంలో ఆస్తినిచ్చేవారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్తికన్నా విద్యే గొప్పదని అభిప్రాయపడ్డారు...ప్రస్తుతం పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చామన్నది ముఖ్యం కాదని ఉన్నత చదువులు చదివించి వారిని జీవితంలో స్థిరపడేలా చేయటమే ముఖ్యమని పేర్కొన్నారు. డబ్బు ఆస్తులు శాశ్వతం కాదని విద్యే శాశ్వతమని ఆమె తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తిపాస్తులు అన్ని ఒకరోజులో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని కానీ ఉన్నత విద్యను అభ్యసించడం వలన అది జీవితాంతం తోడు గా ఉండటంతోపాటు జీవితంలో స్థిరపడేలా చేస్తుందన్నారు. చదువుకునే టైంలో విద్యార్థులు ఆటపాటలతో ఎంజాయ్ చేస్తే జీవితాంతం కష్టపడాల్సి ఉంటుందని, ఈ వయసులో బుద్దిగా చదువుకుంటే మంచి ఉద్యోగాలు సాధించి జీవితాంతం సుఖంగా బ్రతకు వచ్చున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో 20 ఏళ్ల క్రితమే ఐటీ రంగాన్ని విస్తరించడంతో నేడు ఎంతోమంది ఐటీ రంగంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. విద్యారంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలు చేయడంతో పాటు స్కూలు విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు ఉచితంగా అందించినట్లు చెప్పారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆకాంక్షించారు.ఐఐటీ కాలేజీలో 13 మంది జ్యోతి బా పూలే విద్యార్థిని లు సీట్లు సాధించిన సందర్బంగా విద్యార్థిని లకు మంచి విద్యను బోధిస్తున్నా ఉపాధ్యాయినిలను ప్రిన్సిపాల్ విజయ కుమార్ పాత్రో ని అభినందించారు ఈ కార్యక్రమంలో కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు,గొంప దుర్గా ఉమేష్, పోతు నాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుకు సన్మానం చేసిన శశి ఫౌండేషన్ సభ్యులు



**బొబ్బిలి, జూలై 13: మేజర్ న్యూస్:** మా సాహతినగర్ కుటుంబ సభ్యులైనటువంటి కోరుకొండ అప్పారావు బిఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని దేశ రక్షణలో తన వంతు సేవలను చేసినందుకు గాను గర్విస్తూ మా సాహతి నగర్ నందు శశి ఫౌండేషన్ ద్వారా దుస్సాలతో సన్మానించి చిరు సత్కారం చేయడమైనది. ఈ కార్యక్రమంలో సాహతి నగర్ కుటుంబ సభ్యులు మరియు బ్రహ్మకుమారిస్ రాజ యోగ మెడిటేషన్ సంస్థ బొబ్బిలి వారు పాల్గొని జయప్రదం చేసితిరి జై జవాన్ జై కిసాన్,మేరా భారత్ మహాన్ నినాదాలు చేశారు.

# తామరబ్బలో మెగా మెడికల్ క్యాంప్

**- శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహణ**

**- 536 మంది రోగులకు వైద్య పరీక్షలు**



**దేవరాపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి దివ్య అనుగ్రహ ఆశీస్సులుతో స్వామివారి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, అనకాపల్లి జిల్లా స్టీల్ అదారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కు చెందిన రెక్కాల భార్గవి, వివేక్ కుమార్, శ్రీ విజయలక్ష్మి స్టీల్ ట్రేడర్స్, ఆటోనగర్ విశాఖపట్నం వారి సౌజన్యంతో దేవరాపల్లి మండలంలోని తామరబ్బ మండల పరిషత్ ప్రాధమికొన్నత పాఠశాలలో ఉచిత సమగ్ర మెగా వైద్య సేవా శిబిరం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన తో ప్రారంభమైనది. ఉదయం 9 గంటలకు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కశిరెడ్డి అప్పలనాయుడు, గుంపేన రమేష్ గుప్త తదితరులు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం లో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, గుండె, ఊపిరి తిత్తులు, చెవి, ముక్కు, గొంతు, దంతాలు, కాన్సర్, స్త్రీ సంభంద వ్యాధులు కు సంబంధించిన సుమారు 20 మంది డాక్టర్స్ , రక్త పరీక్షలు, ఈసీజీ, ఎక్సరే మొదలైన వైద్య పరీక్షలు కొరకు పారా మెడికల్ సిబ్బంది గిరిజన గ్రామాలకు చెందిన 536 మంది రోగులను పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాలకు చెందిన జిల్లా సమన్వయ కర్తలు, కార్యకర్తలు, యువత సభ్యులు, సేవాదళ్ సభ్యులు జిల్లా నుండి సుమారుగా 300 మంది ఈ సేవా కార్యక్రమం లో పాల్గొని స్వామివారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొందారు. తామరబ్బ గ్రామ పంచాయతీ సర్పంచ్ టోకు రామకృష్ణ, ఉప సర్పంచ్ మహేశ్వరరావు పూర్తి సహాయ సహకారం అందించినందుకు సంస్థ సభ్యులు వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు మాస్టారు సారధ్యం వహించారు. కన్నూరు అప్పలనాయుడు, జోన్ ఇన్చార్జి సిహెచ్ వి రవిశంకర్, పూర్వపు ఇన్చార్జ్ ఆదిరెడ్డి చిన్న కన్నబాబు , కోరుకొండ పెంటయ్య, దొమ్మంగి శ్రీను, నౌడు అప్పారావు, కొరతం కృష్ణ, రంగ సింగి ఎర్రయ్య దొర, కొట్టాన రాంబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటీ-ఛాంపియన్షిప్ 2025 పోటీలను ప్రారంభించిన గండి రవికుమార్



**సబ్బవరం, జూలై 13, మేజర్‌న్యూస్:** మండలంలోని గుల్లేపల్లి అక్షర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నందు ఫస్ట్ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటీ ఛాంపియన్షిప్ - 2025 కరాటే పోటీలను పెందుర్తి నియోజకవర్గ వైసీపీ నాయకులు గండి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థిని , విద్యార్థులకు మరియు యువతి యువకులకు ఆత్మ సంరక్షణ కు కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కరాటే పోటీల్లో విద్యార్థులు రాణించి తల్లిదండ్రులకు, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అందుకోసం ప్రతీ ఒక్క తల్లితండ్రులు తమ పిల్లలను క్రీడలు పట్ల ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర విద్యాసంస్థల ఫౌండర్ బోకం అప్పారావు , సర్పంచ్ నేబర్తి శ్రీనివాసరావు , వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు , సిరపరపు వాసు , ఎస్ కనకరాజు , కరాటే మాస్టర్ బి.వి అప్పారావు , మాస్టర్లు జామి శ్రీను , సిరపరపు రమణ , క్రీడాకారులు , తల్లితండ్రులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పైడా మధుసూదన్ రావు



**దేవరాపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ దేవరాపల్లి మండలం వేచలం గ్రామానికి చెందిన యువ నాయకుడు మధుసూదన్ రావు మాడుగుల నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం అయ్యారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, జనసేన దేవరాపల్లి మండల అధ్యక్షులు గొర్రుపోటు రామమూర్తి నాయుడుకు మధుసూదన్ రావు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా దుర్గమ్మ అమ్మవారి వార్షికోత్సవం



**రావికమతం, జూలై 13, మేజర్‌న్యూస్:** మండలంలో దిడ్డి దుర్గమ్మ వారి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయం చుట్టుపక్కల మేడివాడ గ్రామానికి చెందిన రైతులు భూములు ఉన్నాయి. ఈ కారణంగా మేడివాడ గ్రామానికి చెందిన రైతులు మేళ తాళాలు, డీజే మ్యూజిక్ తో భారీ ఊరేగింపుగా ఆలయానికి తరలి వెళ్లారు. ఖరీఫ్ సీజన్‌లో వరి విత్తనాలు పోసిన తర్వాత పంట సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ దుర్గమ్మ వారికి దిడ్డి మేడివాడ గ్రామ రైతులు మొక్కులు తీర్చుకున్నారు.

## బూత్ కమిటీల బలోపేతంపై దృష్టి



**కొయ్యూరు, జూలై 13, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో బూత్ కమిటీల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ పేర్కొన్నారు. మండలంలోని కాకరపాడు గ్రామంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డి పద్మరాజు అధ్యక్షతన పార్టీ మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్లో ఉన్న బూత్ కమిటీలను తక్షణం పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. 11 ఏళ్ల బిజెపి సుపరిపాలన నేపథ్యంలో ప్రతి కార్యకర్త ఇంటిపై కాషాయ జెండా ఎగురువేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ మండల కన్వీనర్ డివిడి ప్రసాద్, పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంగతల్లి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నేతలు కార్యకర్తలు పార్టీ బలోపేతం దిశగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గోపవరం కు చెందిన బూత్ అధ్యక్షుడు పాడి కిరణ్ కుమార్ మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన సహ కార్యదర్శి సన్యాసిరావు, పార్టీ సీనియర్ నేతలు గాలి దేముడు, నెల్లి సత్తిబాబు, రమేష్ లక్ష్మణరావు విష్ణుమూర్తి, మాజీ సర్పంచ్ తలుపులయ్య, సతీష్ తదితర పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దరఖాస్తుల స్వీకరణ

**సబ్బవరం, జూలై 13, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఒకేషనల్ ఫిజియోథెరపీ పోస్ట్ కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అభ్యర్థుల నుండి ఫిజియోథెరపీ బి.పి.టి. లో 55 శాతం మార్కులతో అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు తెలియజేశారు. వీరు ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3:00 లోపు కళాశాలలో సంప్రదించవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

## శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



**నర్సీపట్నం, జూలై 13, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు గ్రంథాలయధికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో "చదవడం మాకిష్టం" కార్యక్రమం నిర్వహించడమైనది. ఈనాటి కార్యక్రమంనకు నాతవరం మండల విద్యాశాఖాధికారి వరహాలబాబు విచ్చేసి కార్యక్రమంనకు వచ్చిన విద్యార్థులకు గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను వివరించి, కాలం వృథా చేయకుండా జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. విద్యార్థులకున్న సందేహాలను అడిగి తెలుసుకొని వారికీ సమాదానాలు ఇచ్చారు. విద్యార్థులతో తన సమయాన్ని కేటాయించినందుకు వరాలబాబు గారికి గ్రంథాలయంధికారిణి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల పాలిటి వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

## - మంత్రి అచ్చెన్నాయుడు

**- 13 మంది లబ్ధిదారులకు 26,19,617 లక్షల చెక్కులు అందజేత**

**- 15 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ**



**కోటబొమ్మాళి, జూలై 13, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరంగా, పేద వర్గాలను అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో రాజకీయాలకు అతీతంగా ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన 13 మంది లబ్ధిదారులకు రూ. 26,19,617 లక్షల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషిచేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధి దారులు వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబునాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన మంత్రి వర్యులకు బాధితులు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు. 15 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ : నందిగాం మండలం దిమ్మిడిజోల గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారుకు మంత్రి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు కడతామని నమ్మించి కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. పేదల కల నేరవేర్చలేక పోయారని విమర్శించారు. ఇప్పటికీ సొంతిళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాని అన్నారు.నియోజకవర్గ పరిధిలో అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్ధలాలు గర్తించమని అధికారులకు ఆదేశించడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతగూడు లేదనే బాధలేకుండా చేయలన్నదే తన లక్ష్యమని మంత్రి వర్యులు అన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, సోమేశ్వరరావు, తెలుగు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

**నర్సీపట్నం, జూలై 13, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం నందు గ్రంధాలయధికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో "చదవడం మాకిష్టం" కార్యక్రమం నిర్వహించడమైనది. ఈనాటి కార్యక్రమంనకు నాతవరం మండల విద్యాశాఖాధికారి వరహాలబాబు విచ్చేసి కార్యక్రమంనకు వచ్చిన విద్యార్థులకు గ్రంధాలయం యొక్క ప్రాముఖ్యతను వివరించి, కాలం వృధా చేయకుండా జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. విద్యార్థులకున్న సందేహాలను అడిగి తెలుసుకొని వారికీ సమాదానాలు ఇచ్చారు. విద్యార్థులతో తన సమయాన్ని కేటాయించినందుకు వరాలబాబు గారికి గ్రంధాలయంధికారిణి కృతజ్ఞతలు తెలిపారు.

# గెస్ట్ లెక్చరర్లు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

## : ప్రిన్సిపాల్ జి ధనుంజయరావు వెల్లడి



**కొత్తూరు, జులై 13, మేజర్‌న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులలో అతిధి లెక్చరర్ల తో భార్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గణపతి ధనుంజయరావు ఒక ప్రకటన లో వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా డి వి ఇ ఓ ఆదేశాలమేరకు తాత్కాలిక ప్రతిపదికన గెస్ట్ ప్యాకల్టీ నియామకం కొరకు పత్రికా ముఖం గా ఆహ్వానిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటన లో తెలియజేశారు. జనరల్ కేటగిరి లో హిస్టరీ /సివిక్స్ పోస్ట్ , వృత్తి విద్యా కోర్స్ అయిన ఆఫీస్ అసిస్టెంట్ షిప్ గ్రూపు లో షార్ట్ హేండ్ ఫ్యాకల్టీ పోస్టులు కాళీ గా ఉన్నట్లు ఆ ప్రకటన పేర్కొన్నారు .సంభదిత పీజీ లో యాభై శాతం మార్కులు వృత్తి విద్యా పోస్ట్ కు యం కాం తో పాటు షార్ట్ హేండ్ హైయ్యర్ గ్రేడ్ లేదా లోయర్ గ్రేడ్ ఉత్తీ ర్ణు లైన అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు.ఆసక్తి ఉన్న వారుఈ నెల 15 లోగా కళాశాల పనివేలల్లో దరకాస్తులు అందజేయాలని అన్నారు.ఈ నెల 18 న జిల్లా కేంద్రం లోని బాలుర కళాశాల ప్రాంగణం లో ఇంటర్వ్యూలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయరావు తెలిపారు.

# ట్రిబుల్ ఐటీ ఎంపికైన గాయత్రి స్కూల్ విద్యార్థిని




**కశింకోట, జూలై 13, మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్లపాలెం శ్రీ గాయత్రీ హై స్కూల్ 2024-25 పదవ తరగతి విద్యార్థిని కోన బేబీ భవిష్య ఏపీ ఆర్ జి యు కేటి ట్రిబుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్ కి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదివారం తెలిపారు. విద్యార్థిని బేబీ భవిష్యను ఉపాధ్యాయులు అభినందించారు.

# నేరడి యంపిటిసిని పరామర్శించిన మామిడి



**కొత్తూరు, జులై 13, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నేరడి యంపిటిసి బోర కమలమ్మ అత్త ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిందన్నసమాచారం తెలుసు కొన్నరాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఆదివారం నేరడి వెళ్లి యంపిటిసి కమలమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. ఆమె కుటుంబానికి ప్రఘాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసీపీ నేత బూర్లె శ్రీనివాసరావు ,గొంటి రమేష్ , సోమేశ్వరరావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల గృహదీక్ష..




**నర్సీపట్నం, జూలై 13, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మెమో 57 అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ 2003 డీఎస్సీ గృహదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఓ పి ఎస్ ని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కటారి మణి డీఎస్సీ -2003 ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికై దాదాపు 20 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా పనిచేసి 30.6.2025 న పదవీ విరమణ చేశారు . వీరి చివరి నెల బేసిక్ పే 61960/- ప్రస్తుతం సిపియస్ విధానంలో వీరికి నెలకు పెన్షన్ - 6200 రూపాయలు వస్తుంది.

అదే OPS అమలైతే వీరి పెన్షన్ 30,500/- అదనంగా డి.ఆర్ కూడా వస్తుంది.లికావున CPS కి OPSకి మధ్య వ్యత్యాసం ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ మిత్రులందరు ఉద్యమాలకు రాకుంటే భవిష్యత్ లో చాలీ చాలని పెన్షన్ తీసుకొని వృద్ధాప్యంలో కష్టాలు పడవలసి వస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓ పి ఎస్ తప్పనిసరిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని 2003 ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నాడు గృహదీక్ష కార్యక్రమం నిర్వహించారు. 18వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించేందుకు

## ఎమ్మెల్యే బండారుని కలిసిన ది కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్



**సబ్బవరం, జూలై 13, మేజర్ న్యూస్ :** ఆదివారంమాడుగుల శాసన సభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మర్యాదపూర్వకంగా కలిసిన సబ్బవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గండి దేముడు బాబు, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్ ) డైరెక్టర్ పిబివిఎస్ఎన్ బుచ్చిరాజు . మండల ప్రధాన కార్యదర్శి కోరాడ శీను , కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పల్లా తాతారావు ,గారు పోతల్ల కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ధన్విత్రశ్రీ పుట్టినరోజు సేవా సందడి

## అనాధలకు బిర్యానీ"పంపని



**అచ్చుతాపురం, జూలై 13, మేజర్న్యూస్:** అచ్యుతాపురం: వాటర్ ప్లాంట్ కార్మికుడు భోగాపురం చీపురుపల్లి రాజు కుమార్తె ధన్విత్రశ్రీ మూడవ పుట్టినరోజు సందర్భంగా వాటర్ ప్లాంట్ చైర్మన్ ధర్మ రెడ్డి నాయుడు బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ధన్విత్రశ్రీ చేతుల మీదుగా అనకాపల్లి రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, అచ్యుతాపురం రోడ్ల పక్కన ఉన్న అనాధలు, వృద్ధులకు 200 బిర్యానీ పొట్లాలు పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో భోగాపురం యువత కె కామేష్, కె సోమునాయుడు, ఎల్ అశోక్, ఎల్ సూర్య, ఏ నవీన్, ఎం రమణ, సిహెచ్ ఉదయ్, సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

### రైల్ల నుండి జారిపడి

## గుర్తు తెలియని మహిళ మృతి..!

**- కంటికపల్లి రైల్వే స్టేషన్ పట్టాల పై మృతదేహం**

**- మృతదేహాన్ని గుర్తిస్తే రైల్వే రూరల్ పోలీసులకు తెలియజేయండి**

**(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)**



35-40 సంవత్సరాల వయస్సు గల మహిళ రైల్ల నుండి జారిపడి మృతి చెందినట్లు తెలుస్తోంది. విజయనగరం జిల్లా కంటకపల్లి రైల్వే స్టేషన్ పట్టాల వద్ద మృతదేహాన్ని రైల్వే రూరల్ పోలీసులు గుర్తించారు..మృతురాలు సుమారు 5 అడుగుల 5 అంగుళాల పొడవు, ఎరుపు రంగు ఛాయ తో ఉండి, ఆకుపచ్చని, పసుపు మరియు ఆరంజ్ రంగు తో కూడిన చెక్స్ గల నైటీ ధరించియున్నది.ఈమె దగ్గర సింహాచలం - గోపాలపట్నం ఆర్టీసీ బస్సు టికెట్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.మృతురాలు సింహాచలం, గోపాలపట్నం పరిసర ప్రాంతాలకు చెంది ఉండవచ్చుని పోలీసులు భావిస్తున్నారు.మృతురాలు ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఈ క్రింది ఫోన్ నంబర్స్ కి సంప్రదించాలని రైల్వే పోలీసులు పత్రిక ముఖంగా కోరుతున్నారు.మృతదేహాన్ని మార్చురీ భద్ర పరుస్తున్నట్లు సీఐ రవికుమార్ తెలిపారు. ఫోన్ నెంబర్లు...9440627548, 9490617089.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**సంతబొమ్మాళి, జులై 13, మేజర్న్యూస్:** మండలం చిన్న మరువాడ గ్రామానికి చెందిన చొక్కార రోషిని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు మంగళవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక స్తోమత లేక సాయం కోసం అర్థించగా సీఎం సహాయనిధి రూ. 2,00,000 మంజూరైంది.అలాగే గెద్దలపాడు గ్రామానికి చెందిన మంకు ఢిల్లీమ్మ కు 47,350 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మరువాడ సర్పంచ్ సూరడా ధనలక్ష్మి దాసరాజు, పిట్ట రాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పసల మారమ్మ తల్లి పండగ



**అచ్యుతాపురం, జూలై 13, మేజర్న్యూస్:** మండలంలో నునపర్తి గ్రామములో వెలిసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పసల మారమ్మ అమ్మవారి పండగ సందర్భంగా తెలుగుదేశం నాయకులు రెడ్డి నగేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరడం జరిగినది. అమ్మవారి జాతరలో కూటమి నాయకులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొనడం జరిగినది.

### పేకాటరాయుళ్లపై

## పట్టణ పోలీసులు కేసు నమోదు




**నర్సీపట్నం, జులై 13, మేజర్న్యూస్:** పట్టణ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై ఆదివారం పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి గోవిందరావు అందించిన వివరాల ప్రకారం పట్టణంలోని శివపురం శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి పేక ముక్కలు, రూ 6,500 నగదు స్వాధీనం చేసుకున్నామని, వారిపై సంబంధిత సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశామని పట్టణ సీఐ తెలిపారు.

## మారేడు కోటలో సుపరిపాలన తొలి అడుగు



**మెలియాపుట్టి, జులై 13, మేజర్న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని మారేడుకోట, గొప్పిలి గ్రామాల లో టిడిపి నాయకులు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం పీఏసీఎస్ అధ్యక్షుడు సలాన మోహన్ రావు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తుందన్నారు. వైసీపీ నాయకుల మాటలు నమ్మవద్దు అన్నారు. ఆయనతోపాటు మజ్జి వీరన్న ,ధనుంజయ ,పగ్గాల శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

## హరిపాలెం గ్రామంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**అచ్చుతాపురం, జూలై 13, మేజర్న్యూస్:** యలమంచిలి నియోజవర్గంలో అచ్చుతాపురం మండలం హరిపాలెం గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పాటు సుపరిపాలన అందించిందని, అనకాపల్లి నుండి అచ్చుతాపురం వరకు రహదారి విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రహదారి నిర్వాసితులకు న్యాయం చేస్తామని, హరిపాలెం గ్రామానికి చెందిన పలమరశెట్టి కిరణ్ కు సీఎం సహాయనిది 1,79,000 చెక్కును అందజేశారు.ఈ ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అభివృద్ధి ఏంటో ఈ ఒక్క సంవత్సరం కాలంలోనే అర్థమైందని, గత ప్రభుత్వంలో విధ్వంసం జరిగిందని, ఈ ప్రభుత్వంలో వికాసం వైపు అడుగులు పడుతున్నాయని, తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందించడం జరిగిందని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఈ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని, నెలరోజుల పాటు సుపరిపాలన కార్యక్రమంపై ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు గారు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసిరాం , మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, సీనియర్ నాయకులు కాండ్రేగుల సూర్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు దేశం శెట్టి వెంకటరమణ, నియోజవర్గ ఐటీడీపీ ఇన్చార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు ,కాండ్రేగుల జోగినాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు, కాండ్రేగుల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జులు రాంప్రసాద్, అప్పారావు, నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ వలస సంతలో 1.5 కోట్ల అవినీతి

- మింగిన ప్రతి రూపాయి కక్కిస్తా...
- గత ఐదేళ్లలో సంత అభివృద్ధి శూన్యం
- సంతకు పూర్వపు వైభవం తీసుకు వస్తా
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- జోరు వానలో గొడుగు చాటులో ప్రసంగం





**కోటబొమ్మాళి, జూలై 13, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ళల్లో నారాయణవలస సంతలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండ సర్పంచ్ రూ. 1.50 కోట్లు బుక్కేశారని, ఈ విషయం విజిలెన్సు ఎంక్వరీలో తేలిందని, మింగిన ప్రతి ఒక్క రూపాయి కూడా కక్కిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన ఆదివారం మండలం నారాయణవలస సంత పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్క గ్రామాలకు ఎంతో అనవుగా ఉండే నారాయణ సంత గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని, సంతకు పూర్వపు వైభవం తీసుకువస్తానని మంత్రి తెలిపారు. అంతేకాకుండా రూ. 600 కోట్లు తో హిరమండలం రిజర్వాయర్ నుంచి పైపు ల్కెన్లు ద్వారా నీటిని తెచ్చి నియోజకవర్గంలో మొత్తం ఇంటింటికి త్రాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. అలాగే నిమ్మాడ జంక్షన్ నుంచి తిలారు మీదుగా నారాయణ వలస వరకు రూ. 200 కోట్లు పక్కా సీసీ రోడ్డు నిర్మాణకు నిధులు మంజూరు చేశాని వాటిని మరో వారం రోజులులో శంకు స్థాపన చేస్తానని ఆయన తెలిపారు. అలాగే నారాయణవలస గ్రామంలో బస్సు షెల్టర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వైఫల్యాలను ఒక్కొక్క టిగా తొలగిస్తూ మీరు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామా? లేదా అంటూ స్థానికుల నుంచి మంత్రి సమాధానాలు రాబట్టారు. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవర్గాల కోసం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ఇవికాక రాబోయే నెలరోజుల్లో మరిన్ని పథకాలు మీకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డీవో ఎన్ క్రిష్ణమూర్తి, స్థానిక ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, టీడిపి నాయకులు బోయిన గోవిందరాజులు, రమేష్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, పూజారి శ్కెలజ, రోణంకి లీలామోహన్, కర్రి అప్పరావు, జి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## ఏపీటీసీ చైర్మన్ వజ్జ బాబురావు



**పలాస, జూలై 13, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయబడతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏపీటీసీ చైర్మన్ వజ్జ బాబురావు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్ లు అన్నారు.ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 9వ వార్డు,4 వ బూత్ వెంకటేశ్వర కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటిటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో కాశీబుగ్గ క్లస్టర్ కన్వినర్ సవర రాంబాబు,కో కన్వినర్ కొత్త సత్యం,ఎఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ త్యాడి,నిత్యానంద పండా,సంతోష్ త్యాడి,హరి త్రిపాఠీ, గౌసు,బూత్ కన్వినర్లు,కో కన్వినర్ లు దేవేందర్ త్యాడి,దీపు పండా తదితరులు పాల్గొన్నారు.

# ఓ. పి.ఎస్. అమలు చేయండి..

- కుటుంబ సభ్యులతో డిఎస్సీ 2003 ఉపాధ్యాయుల గృహదీక్ష..



**శ్రీకాకుళం, జూలై 13, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మేమో 57ను అడాప్ట్ చేసుకొని 1 .9 .2004 కు ముందు అన్ని రకాలైన నియామక ప్రక్రియలు పూర్తి చేసుకుని, కేవలం ప్రభుత్వ విధానాల వలన నియామక పత్రాలు ఆలస్యంగా అందజేసిన కారణాన సిపిఎస్ విధానంలోకి నెట్టబడిన డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన పాత పెన్షన్ ను వర్తింప చేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు ప్రత్యక్ష నిరసన దీక్షలకు సిద్ధమయ్యారు.గత 20 ఏళ్లుగా అధికారులకు , ప్రభుత్వ నాయకులకు , నేరుగా సీఎం, డిప్యూటీ సీఎం కు వినతి పత్రాలు ఇచ్చి వారి నుండి హామీ లభించిన తర్వాత కూడా ఎటువంటి తదుపరి చర్యలు చేపట్టకుండా తాత్సారం చేస్తున్నందున, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణకు పిలుపునిచ్చారు . ఆదివారం కుటుంబ సమేతంగా గృహదీక్షకు శ్రీకాకుళం జిల్లా నుండి జిల్లా కన్వీనర్ కే శ్రీహరి, రాష్ట్ర కన్వీనర్ బి శ్రీనివాసరావు పాటు కో కన్వీనర్లు ఏ లక్ష్మణ్ , ఏ తిరుమలేశ్వరరావు, జి భాస్కర్ , జి. చిన్న కృష్ణం నాయుడు మొదలగు నాయకులతోపాటు అనేకమంది జిల్లా వ్యాప్త డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు గృహదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయముగా 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింప చేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ , జూలై 18 ఉమ్మడి జిల్లా కేంద్రాల వద్ద కుటుంబ సమేత నిరసన దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని,అప్పటికి కూడా ప్రభుత్వము నుంచి సానుకూలత రానీ ఎడల ఆగస్టులో విజయవాడ ధర్నా చౌక్ కేంద్రంగా వేలాదిమంది డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల కుటుంబ సమేత రాష్ట్రస్థాయి నిరసన దీక్షకు సిద్ధంగా ఉన్నారని పిలుపునిచ్చారు.

# వైసీపీ నేత రమేష్‌తో మామిడి శ్రీకాంత్ భేటీ



**కొత్తూరు, జులై 13, మేజర్‌న్యూస్:** వైసీపీ నేత కలమట రమేష్ తో మాతల లోని ఆయన స్వగృహం లో వైసీపీ నేత తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఆదివారం భేటీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పరాజయం పాలైన తర్వాత కలమట రమేష్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు అనుచరుడు గా వస్తున్న శ్రీకాంత్ ఇటీవల కొత్తూరు మండలంలో విస్తృతం గా పర్యటిస్తున్నారు. రమేష్ తో శ్రీకాంత్ భేటీ ప్రాధాన్యత సంత రించుకొంది. మండలంలో ప్రస్తుత రాజకీయాల పై కొద్ది సేపు చర్చించినట్లు తెలిసింది. మండలంలో కొంత మంది వైసీపీ నేతలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సమక్షంలో టిడిపి లో చేరిపోయారు. మాజీ ఎమ్మెల్యే ప్రకటనలకే పరిమితమాయ్యారని గ్రామాల్లో సమస్యలు పై ఆమె పర్యటించడం లేదన్న ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. ఇటువంటి సమయంలో శ్రీకాంత్ పర్యటన పై పలు ఊహ గానాలు విన్పిస్తున్నాయి.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**ఆమదాలవలస, జూలై 13, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో అతిథి అధ్యాపకులచే తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి. శ్యామ్ సుందర్ కోరారు. శ్రీకాకుళం జిల్లా డీవీఈఓ ఆదేశానుసారం తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు ఆహ్వానిస్తున్నామన్నారు. వృత్తి విద్యా కోర్సులైన ఎం అండ్ ఏటీ, ఏ అండ్ టీ గ్రూపులలో ఒక్కొక్క పోస్టు చొప్పున వేకెన్సీ ఉన్నాయని తెలిపారు. ఎం అండ్ఏటీ కొరకు బీటెక్ మెకానికల్ బ్రాంచిలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత, ఏ అండ్ టీ పోస్ట్ కొరకు ఎంకామ్ తో పాటు ఐచ్ఛిక సబ్జెక్టుగా అకౌంటింగ్ లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 15వ తేదీ లోగా కళాశాల పనివేళలలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఈనెల 18వ తేదీన జిల్లా కేంద్రంలోని బాలురు కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు జరుగుతాయనీ శ్యామ్ సుందర్ తెలిపారు. అర్హత, అనుభవం, మెరిట్ ప్రాతిపదికగా ఎంపికలు పారదర్శకంగా జరుగుతాయనీ, నిర్ణీత కాలపరిమితికి మాత్రమే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# డి ఎల్ టి సి ఐటిఐలో రెండవ విడత అడ్మిషన్ కౌన్సిలింగ్ జూలై 23 కి వాయిదా

**శ్రీకాకుళం, జూలై 13, మేజర్‌న్యూస్:** డిఎల్టిసి ఐటిఐ లో రెండో విడత అడ్మిషన్ల కొరకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అలాగే దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేదీ జూలై 20వ తారీకు వరకు ఆన్ లైన్ లో iti.ap.gov.inవెబ్ సైట్ ద్వారా మీ దరఖాస్తులు సమర్పించవచ్చును ఆడపిల్లలకు ప్రత్యేకంగా సూయింగ్ టెక్నాలజీ ( టైలరింగ్) కోర్సు కలదు వీరికి పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్లుగా పనిచేయుటకు అవసరమైన శిక్షణను ప్రత్యేకమైన మోడ్రన్ మిషన్లపై నేర్పించబడును దరఖాస్తులు వెరిఫికేషన్ చేయించుకొనుటకు జూలై 17 1 %ూవీ% నుంచి జూలై 22 1%ూవీ% వరకు పొడిగించబడినది డి ఎల్ టి సి ఐ టి ఐ కి రెండో విడత అడ్మిషన్ కొరకు ఆన్ లైన్ లోదరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 22 1 %ూవీ% వరకు హాస్పిటల్ జంక్షన్ దగ్గర బలగ ప్రభుత్వ ఐటిఐ లో తమ యొక్క ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరై తమ యొక్క దరఖాస్తులు వెరిఫికేషన్ చేయించుకోవాల్సిందిగా శ్రీ యండా రామ మోహన్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్( శిక్షణ), ప్రభుత్వ డి ఎల్ టి సి/ఐటిఐ, శ్రీకాకుళం వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇప్పటివరకు ప్రభుత్వ డి ఎల్ టి సి/ఐ టి ఐ, శ్రీకాకుళం నకు దరఖాస్తు చేసుకున్న వారిలో, ఇంకా 250 మంది విద్యార్థులు తమ యొక్క ధ్రువపత్రాలు వెరిఫికేషన్ చేయించుకోలేదు అని తెలిపారు. ధృవ పత్రాలు వెరిఫికేషన్ చేయించుకోకపోతే జూలై 23న జరిగే కౌన్సిలింగ్ కి అనుమతించబడరు,అడ్మిషన్లులభించవుదవివరాలకు సందేహాలకు ఈ క్రింది మొబైల్ నంబర్లకు సంప్రదించండి 9505161701, 9963945259, 9885960809.

## చింతపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### - శంకుస్థాపన, వీధి లైట్ల పంపిణీ

### కార్యక్రమంను జయప్రదం చేయండి

### - ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య., సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత



**చింతపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** చింతపల్లి లో 40 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సామాజిక భవన (కల్యాణ మండపం) నిర్మాణ శంకుస్థాపన, వీధి పంపిణీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడు తూ అరకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి తన ప్రత్యేక నిధులు 40 లక్షల రూపాయల తో మంజూరు చేసిన సామాజిక భవనం (కళ్యాణ మండపం) నిర్మాణానికి శంకుస్థాపన, అదే క్రమంలో ఎంపీ నిధులతో మంజూరైన వీధిలైట్ల పంపిణీ కార్య క్రమా నికి అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజ రాణి, వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాడేరు శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వే శ్వరరాజు లు సోమవారం ఉదయం చింతపల్లి రానున్నా రని, వారి రాకను స్వాగతిస్తూ, కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు (సర్పంచ్, ఎంపిటిసి లు), సీనియర్ నాయకులు, అన్ని పంచాయ తీల వార్డు సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,గ్రామస్తులు హాజరుకావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు..

## పూసలపాలెం - కే ఎస్ దుర్గం

### గ్రామాలకు రహదారి సౌకర్యం

### రహదారి కల్పనను సద్వినియోగం చేసుకోవాలి

### తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య



**చింతపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** రహదారి కల్పనను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అన్నారు. చింతపల్లి మండలం తమ్మంగుల పంచా యితీ పరిధిలోని పూసల పాలెం గ్రామం నుండి కే ఎస్ దుర్గం గ్రామం వరకు గల బీ టీ రహదారి నిర్మాణ పనులను ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ సంజీవరావు, పెసా చైర్మన్ పాంగి బొంజుబాబు లతో కలిసి ఆదివారం ఆయన లాంఛనం గా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలోని పూసల పాలెం నుండి కె ఎస్ దుర్గం వరకు గల సుమారు 3 కిలో మీటర్ల రహదారిని బీ టీ రహ దారిగా నిర్మించేందుకు పనుల ను ప్రారంభించడం జరిగింద న్నారు. ఈ నిర్మాణ పనులను పూసల పాలెం, కేఎస్ దుర్గం గ్రామాల ప్రజలతో పాటు ఆయా ప్రాంత ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సాగిన చెల్లయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని పాదుకలకు బూసులకోటలో ఘన స్వాగతం

### భక్తి శ్రద్ధలతో నిండిన పల్లకీ సేవ



**చింతపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముల వారి పవిత్ర పాదుకలు, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోని బౌడ ,బూసులకోట గ్రామాల కి ఆదివారం చేరుకున్నా యి. ఈ సందర్భం గా, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పల్లకీ సేవ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వేద పండితులు చల్లా శ్రీనివాస శాస్త్రి నడిపించారు. ఆయన భక్తులను ఉద్దేశించి రామ నామ మహిమ, దాని విశిష్టత ను భక్తులకు వివరించారు. అనంతరం భక్తులు గ్రామస్తు లచే శ్రీరామ నామ సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల నుంచి అధిక సంఖ్య లో హాజరైన భక్తజనం " జై శ్రీరాం !" అంటూ నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమం లో పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాన రహదారులపై పశువుల సంచారం




**చింతపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** ప్రధాన రహదారులపై పశువులు సేద తీరుతూ, సంచరిస్తుండడంతో ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయని తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూష ణం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మన్యంలో పశు పోషకులు వాటిని సంరక్షించుకో వడంలో ఉదాసీనంగా వ్యవహరి స్తుండడంతో పశువులు తిండి కోసం రహదారులపైన అలాగే వీధులలో ను సంచరిస్తున్నాయన్నారు. ఈ క్రమం లో కూరగాయలు, గోద పత్రిక లు తదితరాలు తింటూ, రహదారు ల పైనే సేదతీరుతున్నాయన్నారు. వీటిని గమనించని వాహనదారులు వాటి వలన ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండడం, పశువులు సంచరిస్తుండడంతో, ప్రమాదాలు చోటు చేసుకుని రహదారులు రక్తసిక్తమైన సంద ర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులను అధికారులు దృష్టి సారించి, రహదారులపై పశువులు సంచారం లేకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు.

## ఇంద్రకీలాద్రికి తరలిన అఖిలాంధ్ర గురు భవానీల భక్త బృందం



**పూసపాటిరేగ, జూలై 13, మేజర్ న్యూస్:** మండలానికి చెందిన అఖిలాంధ్ర గురు భవానీల భక్త బృందం విజయవాడలో ఇంద్రకీలాద్రిలో కొలువై ఉన్న దుర్గమ్మ తల్లి కి ఆషాడ సారెను సమర్పించేందుకు తరలి వెళ్లారు. మండలంలో ఉన్న దుర్గమ్మ గురు భవానీలతో పాటు భవాని భక్తులందరూ 10 బస్సులలో అమ్మవారిని దర్శించుకొని ఆషాడ సారి ను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ఈ సందర్భంగా గురు భవానీలు తెలిపారు. గురు భవానీలలో ముప్పిడి నారాయణరావు తో పాటు తిప్పన సూరప్పుడు, బొజ్జ విజయకుమార్, శంఖా బత్తుల లక్ష్మణరావు, బర్రి చిన్నారావు, జీరు గురువులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు. కు తాజాగా వైకాపా అధిష్ఠానం పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకోవడంతో పార్టీ కి అంకితభావంతో, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేయనున్నట్లు ఈ సందర్భంగా బర్రి చిన్నప్పన్న తెలిపారు. తనకు రాష్ట్ర పదవి లభించడం పట్ల మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న ఈ సందర్భంగా చిన్నప్పన్న తెలిపారు.

## చాపరాయి జలపాతంలో పర్యటకుల తాకిడి



**డుంబ్రిగుడ, జూలై 13, మేజర్‌న్యూస్:** మండలంలోని పర్యాటక కేంద్రమైన ఆదివారం అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో చెపరాయి జలపాతం ప్రాంతం పర్యాటకులతో కిటకిటలాడింది. సందర్శించిన పర్యాటకులు జలపాతం అందాలను తిలకించి ఆస్వాదిస్తూ ఆనందంగా గడిపారు. కుటుంబ సమేతంగా జలపాతం గార్డెన్ వద్ద ఫోటోలు తీయించుకుంటూ సందడి చేశారు. వర్షాకాలంలోనూ పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. పర్యాటకుల సందర్శనతో పర్యాటక ప్రాంతాలు సందడిగా కనిపిస్తున్నాయి.

## అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

**అరకులోయ, జూలై 13, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పర్యాటకులు,వ్యాపారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నిర్వాహకులు,గిరిజనులు విజ్ఞప్తి చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన అరకులోయలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని వారు చెప్పారు. ఓ పక్క పర్యాటక కేంద్రంగా,మరో పక్క ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గ కేంద్రంగానూ గుర్తింపు పొందిన అరకులోయకు నిత్యం ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు, పర్యాటకులు,విద్యార్థులు వ్యాపారులు,గిరిజనులు, రాజకీయ నాయకులు రాకపోకలు సాగిస్తుంటారని వారు తెలిపారు. ఇక్కడికి ప్రతి రోజు వేలాదిమంది వచ్చి పోతుంటారని,అయితే అరకు లోయలో అన్న క్యాంటీన్ లేకపోవడం పట్ల వీరంతా తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక హోటల్లో అధిక ధరలు చెల్లించి అల్పాహారం,భోజనం వంటివి భుజించాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా ఆర్థిక స్తోమత లేని సామాన్యుడు ఇబ్బందులకు లోనవుతున్నట్లు వారు చెప్పారు. అరకులోయలో ఆరేళ్ల క్రితం అప్పటి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి, ప్రస్తుత రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ చేసినప్పటికీ అన్న క్యాంటీన్ మాత్రం ఏర్పాటు చేయలేకపోయారన్న విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు,విద్యార్థులు, వ్యాపారులు,పర్యాటకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు,గిరిజనులు కోరారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక అన్న క్యాంటీన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ప్రకటనను ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకొని ఆ దిశగా అగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యా ప్తంగా 113 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు అందుబాటులో ఉన్నాయ ని,ఇంతవరకు అరకులోయ వంటి ప్రదేశంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయకపోవడం బాధాకరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## జెడ్పీ చైర్మన్ హారికపై దౌర్జన్యం చేసిన వారిని అరెస్ట్ చేయాలి



**చీపురుపల్లి జూలై 13 మేజర్ న్యూస్:** గుడివాడలో కృష్ణా జిల్లా జెడ్పీ చైర్మన్ ఉప్పల హారిక పై దౌర్జన్యం చేసిన వారిని అరెస్టు చెయ్యాలని జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక బి సి మహిళ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక రెడ్ బుక్ గుండాలు అతి దారుణంగా ఆమె కారును ధ్వంసం చేయడం, ఆమెను చాలా అసభ్యకరంగా తిడుతూ దౌర్జన్యం చేసి కార్ అద్దాలు బద్దలు కొట్టడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆమెను అవమాన పరి చారన్నారు. ఇది అంత పోలీసులు సమక్షంలో జరిగిందని, హోమ్ మంత్రి ఒక మహిళ అయి ఉండికూడా ఇలా మహిళా ప్రజాప్రతినిధులు మీద దాడి జరిగిన ఆమె ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండటం చూస్తే అందరికీ అర్థంఅవుతుందన్నారు. డిప్యూటీ సీఎం రాష్ట్రంలో మహిళల మీద దాడి చేసిన, దౌర్జన్యం చేసిన వాడి తాట తీస్తాను అని సినిమా డైలాగులు స్టేజ్ మీద చెప్పారు 13 నెలల కూటమి పాలనలో హత్యలు, అత్యాచారాలు, దాడులు జరిగాయి, మరి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంత మంది తాట తీశారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. గుండాలు, రౌడీలకి ఈ రాష్ట్రా ప్రభుత్వం కొమ్ముకాస్తున్నట్టు ఉందని శిరీష అన్నారు. కూటమి పాలనలో ఎంతో మంది మహిళలు మీద ఎప్పుడు లేని విధంగా నాయుకుల కు మహిళలకు గౌరవం లేదని చెప్పారు. శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మహిళల మీద జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యల మీద ప్రజా సంఘాలు, మానవహక్కుల సంఘాలు, విజ్ఞాన వంతులు ప్రతి ఒక్కరు దీన్ని ఖండించాలని జడ్పీటీసీ శిరీష కోరారు.

## సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మూసివేత సరి కాదు

### జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీనివాస్..



**చింతపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** చింతపల్లి కేంద్రం గా నిర్వహించ బడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఈ ఏడాది నుంచి మూసివేయాలని, ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కారే శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అల్లూరి జిల్లా చింత పల్లి ప్రాంతీయ వ్యవసాయ పరి శోధన స్థానానికి అనుబంధంగా కొనసాగుతున్న సేంద్రీయ వ్యవ సాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో జాయిన్ అవటం లేదనే సాకుతో చింతపల్లి సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మూసి వేయాలని ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉన్నతాధికారులు జారీ చేసిన మూసివేత ఉత్తర్వుల పై పున రాలోచన చేసి, ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం లో ఉన్న ఈ ఒక్క సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను కూడా మూసి వేయాలని నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. ఈ నేపథ్యంలో కళాశాల మూసివేత నిర్ణయాన్ని ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యా లయం ఉన్నతాధికారులు పునరా లోచించి, చింతపల్లి లోనే యధావి ధిగా సేంద్రీయ వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలను కొనసాగించ డానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్ళుగా గత ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో విద్యా సంస్థలు స్థాపిస్తే ఇప్పుడున్నటువంటి ప్రభుత్వ అధికారులు ఉన్న కళాశాలలను మూసి వేయాలని ఆలోచన చేయడం సరికాదని, అన్నా రు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను ఒక్కొ క్కటిగా తరలించుకుపోవడం లేదా మూసివేయడం సరికాదని అన్నారు. ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లాను జిల్లా కలెక్టర్ సేంద్రీయ వ్యవసాయ సాగు జిల్లాగా ప్రకటిం చిన నేపథ్యంలో చింతపల్లిలో ఉన్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ను యధావిధిగాకొనసాగిస్తే వ్యవసాయ దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల లో ఈ ఏడాది (2025- 2026) సంబంధించి అడ్మిషన్లు ప్రక్రియ చేపట్టాలని అలాగే చింతపల్లి లోనే యధావిధిగా కళాశాలను కొనసాగించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:దొన్నుదొర



**అరకులోయ, జూలై 13, మేజర్‌న్యూస్:** అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగ రం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర తెలిపారు. అనంతగిరి మండలం, గుమ్మకోట పంచాయతీకి చెందిన బీంపోలు, గుమ్మకోట గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి మండలంలో నిర్వహించిన సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి గిరిజనులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వితంతువు, వికలాంగులు,వృద్ధాప్య పింఛన్లపై ఆరా తీసిన ఆయన గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిఎస్.దొన్నుదొర మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. బడుగు,బలహీన వర్గాల కుటుంబాలకు వినూత్న పథకాలు అమలు చేస్తోందని ఆయన వివరించారు. తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వం విడుదల చేసిన నిధులు అందుకున్న తల్లుల మోములో ఆనందం వెల్లి విరుస్తోందని ఆయన తెలిపారు. తమకూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు మంజూరు చేయనున్నట్టు ఎస్.దొ న్నుదొర చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకుడు శివరామ కృష్ణ రాజు,టిడిపి నాయకులు భీమరాజు,ఈశ్వర రావు, సింహాచలం,వెంకటేష్, బిమలమ్మ,సుబ్బారావు, సీతయ్య,చందు,జాని, చిట్టిబాబు,సందీప్,నాగరాజు, గోవర్ధన్,శ్రీనివాసరావు,పియె, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పీర్ సాహెబ్ పేటలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం

## - కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



**ఆమదాలవలస, జూలై 13, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం పీర్ సాహెబ్ పేటలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలు కావడంతో వాటిని సరి చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు ఎన్నికల్లో గెలిచిన వెంటనే పింఛన్ ను పెంపుదల చేసి ఇంటి వద్దకే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం, దీపం - 2, పింఛన్ పెంపుదల పథకాలను ప్రజలకు అందించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలన అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, కలివరం సర్పంచ్ డి. ఉమ, వార్డ్ మెంబర్ టి. శ్రీనివాసరావు, టిడిపి నాయకులు తమ్మినేని నాని, అన్నెపు భాస్కరరావు, హనుమంతు బాలకృష్ణ, సనపల నరసింగరావు, గొండు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం: కృష్ణకుమారి



**అరకులోయ, జూలై 13, మేజర్‌న్యూస్:** విద్యతోనే అభివృద్ధి సాధ్యమని మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్‌ఏసిపి)మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి పేర్కొన్నారు. మండల కేంద్రం అరకు లోయకు15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గన్నెల ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినులకు,ఆ గ్రామ మహిళలు,వయోజనులకు విద్య ఆవశ్యకతపై ఆమె ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఆర్‌ఏసిపి రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు కె. కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ తోనే విజ్ఞానవంతులవుతారన్నారు. చదువుతో విజ్ఞానవంతులయ్యే వారంతా ఏ రంగంలోనైనా స్థిరపడ వచ్చునని ఆమె తెలిపారు. విద్యలో పవర్ ఉందని,ఈ నేపథ్యంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చదువుపై ఆసక్తి కనబరచాలని ఆమె సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా కృష్ణకుమారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసాగించాలి



**చింతపల్లి, జూలై 13, మేజర్‌న్యూస్:** చింతపల్లి కేంద్రం గా నిర్వహించబడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసాగించి, అడ్మిషన్లు ప్రక్రియ చేపట్టాలని అఖిలపక్షం నాయకులు గిరిజన జాగృతి సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముర్ల వెంకట రమణ అన్నారు. స్థానిక గిరిజన ఉద్యోగుల భవన్ లో చింతపల్లి ఎం పి పి కోరాబు అనూష దేవి, జడ్ పి టీ సీ సభ్యుడు పోతురాజు బాలయ్య,గూడెం కొత్త వీధి ఎం పి పి కుమారి తో పాటు అఖిల పక్ష నాయకులు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా పాలిటెక్నిక్ కళాశాల నడు స్తున్నదని,ఈ క్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ను మూసివేయడం తగదని అన్నారు. వ్యవసాయ విద్య ద్వారా పలువురికి ఉద్యోగ ఉపాధి, అవకాశాలు కల్పించా లనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కళాశాలను,ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యా లయం ఉన్నతాధికారులు, వివిధ కారణాలను చూపించు తూ మూసివేయాలని ఉత్తర్వు లు జారీ చేయడం బాధాకర మని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, మూసివేత ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతం పై దృష్టి సారించి, చింతపల్లి లో నే సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసాగించాలని, అలాగే అడ్మిషన్లు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించకుంటే, అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేయడం జరుగు తుందని వారు అన్నారు.. ఈ కార్యక్రమం లో జల్లి సుధాకర్, లోచలి రామకృష్ణ, రీమల ఆనందరావు,చిరంజీవి, భూ సరి కృష్ణారావు, పెదిరెడ్ల బేతాళుడు, తదితరులు పాల్గొన్నారు.